



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 30 ఆదివారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 194
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




## మావోలకు భారీ షాక్

- 16 మంది మావోయిస్టుల మృతి..మృతుల్లో అగ్రనేత జగదీశ్?
- సుకుమా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు
- మావోల కదలికపై సమాచారం అందుకున్న భద్రతాదళాలు కూంబింగ్
- అటవీప్రాంతంలో తారసపడ్డ మావోలు..పోలీసులపై కాల్పులు
- సంఘటనా స్థలంలో 16 మృతదేహాలు లభ్యం..ఇద్దరు జవాన్లకు గాయాలు



**సుకుమా జిల్లా-నవభూమిబ్యూరో:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుకుమా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరోవైపు, ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. కాగా, ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. సుకుమా జిల్లాలోని గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ క్రమంలో కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మంది మావోయిస్టులను హతమార్చారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎదురుకాల్పులు జరిగిన స్థలం నుంచి 16 మృతరోహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ సుందర్?రాజ్ తెలిపారు. ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, పాయింట్ 303 రైఫిల్, రాకెట్ లాంచర్, బారెల్ గ్రెనేడ్ లాంచర్, పేలుడు పదార్థాలతో పాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ వెల్లడించారు. టీంలో వాళ్ళంటే మేం మ్యాచ్ ఆడం" సుకుమా జిల్లాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయుధాలు మార్పును తీసుకురాలేవని, కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని కేంద్రమంత్రి హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని నిశ్చయించుకున్నట్టు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. కాగా, గత మూడు నెలల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో 130 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు.

## మళ్లీ భూకంపం

- మళ్లీ మయన్మార్ రాజధాని నైఫిడోలో భూప్రకంపనలు..
- భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదు
- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడి
- ఇప్పటి వరకు మయన్మార్‌లో మృతుల సంఖ్య 1,002
- క్షతగాత్రుల సంఖ్య 2,376,శిథిలాల కింద పదివేలకు పైనే..



నైఫిడో(మయన్మార్)-నవభూమిబ్యూరో

నైఫిడో: మయన్మార్ చిగురుటాకులా వణికిపోతోంది. మయన్మార్‌ను కుదిపేసిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 1,002కి చేరుకోగా, క్షతగాత్రుల సంఖ్య 2,376కు చేరింది. తాజాగా శనివారం మధ్యాహ్నం 2.50 గంటలకు మరోసారి మయన్మార్ రాజధాని నైఫిడోలో భూప్రకంపనలు సంభవించాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైనట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. శుక్రవారంనాడు ఇదే ప్రాంతంలో భూకంపతాకిడికి తీవ్ర నష్టం జరగగా, తాజా ప్రకంపకనల ప్రభావం ఏమేరకు ఉందనేది వెంటనే తెలియలేదు.

**మయన్మార్‌కు భారత్ ఆపన్న హస్తం.. మొదలైన ఆపరేషన్ బ్రహ్మ**

మయన్మార్‌ను కేవలం 11 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు శుక్రవారంనాడు కుదిపేశాయి. తొలి భూకంపం తీవ్రత 7.7గా, రెండో భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. దీంతో భారీ విధ్వంసం చేటుచేసుకుంది. పలు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావు సిట్ ముందు హాజరు
- దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న శ్రవణ్ రావు.. విచారణకై జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో హాజరు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావు సిట్ ముందు హాజరయ్యారు. తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న శ్రవణ్ రావు.. అనంతరంవచ్చారు. విచారణకు హాజరు కావాలని మార్చి 26న శ్రవణ్ రావు కుటుంబసభ్యులకు పోలీసులు నోటీసులు అందజేశారు. మూడు రోజుల తర్వాత విచారణకు హాజరు కావాలని నోటీసులో తెలిపారు. మరోవైపు పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌రావును సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆయన్ను అరెస్టు చేయొద్దని ఈ మేరకు సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఈ క్రమంలో శ్రవణ్‌ను పూర్తిస్థాయిలో విచారణ చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో ఎవరెవరిపై నిఘా ఉంచాలనే విషయంలో శ్రవణ్ రావు సూచన మేరకే నిందితులు ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు నడుచుకున్నారనేది సిట్ ప్రధాన అభియోగం.

## మళ్లీ రాజకీయాల్లో పోసాని

- మనసు మార్చు కున్న పోసాని సినీనటుడు పోసాని క్రిష్ణమురళి
- అరెస్టుకు ముందు రాజకీయాలకు గుడ్ బై చెప్పిన పోసాని క్రిష్ణమురళి
- కేసుల్లో సుదీర్ఘ సమయం విచారణ ఎదుర్కోవాల్సివున్నందున
- రాజకీయ అండ ఉండాలని భావిస్తున్న పోసాని
- తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని పోసాని నిర్ణయం

2




అమరావతి-నవభూమిబ్యూరో

మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్..? మనసు మార్చుకున్న పోసాని సినీనటుడు పోసాని క్రిష్ణమురళి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది.

అరెస్టుకు ముందు రాజకీయాలకు గుడ్ బై చెప్పిన సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. వివిధ కేసుల్లో అరెస్టు అయి 24 రోజుల పాటు జైలు జీవితం గడిపిన పోసాని రాజకీయాల నుంచి వైదొలగాలనే నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుంటున్నట్లు తెలుస్తోంది. తాను రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకున్నా కేసుల్లో సుదీర్ఘ సమయం విచారణ ఎదుర్కోవాల్సివున్నందున రాజకీయ అండ ఉండాలని భావిస్తున్న పోసాని వైసీపీలో తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరిలో అరెస్టు కావడానికి కొద్ది రోజుల ముందు తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు పోసాని ప్రకటించారు. వివిధ కేసుల్లో కూటమి ప్రభుత్వం అరెస్టు చేస్తుందనే ఆందోళన, రాజకీయాలకు దూరంగా ఉంటానని చెబితే కేసులు నమోదు చేయకుండా వదిలేస్తారనే ఆలోచనతోనే ఆయన పాలిటిక్స్‌కు గుడ్ బై చెప్పారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే పోసాని రాజకీయాలకు విరామం ప్రకటించినా, ఏపీ ప్రభుత్వం మాత్రం ఆయనను తేలికగా విడిచిపెట్టలేదు. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 17 కేసుల్లో వరుసగా అరెస్టు చేయించింది. ఈ కేసుల్లో బెయిల్ పై ఈజీగా బయటకు రాకుండా సీఐడీని రంగంలోకి దింపింది. దీంతో సుమారు 24 రోజుల పాటు పోసాని జైలు జీవితం గడపాల్సివచ్చింది. ఇక బెయిల్ పై విడుదలైన తర్వాత ఆయన ఎటువంటి రాజకీయ ప్రకటనలు చేయలేదు. బెయిల్ ఆంక్షల నేపథ్యంలో విడుదలైన తర్వాత ఆయన





# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం.. అసలు ఏం జరిగిదంటే..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో శనివారం నాడు కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్‌లో గల కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ



విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కాల్పులకు కారణమైన ఇద్దరు దుకాణాదారుల మధ్య పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఇన్‌స్టా రీల్స్ కోసం వెర్రివేషాలు..

### ఓపెన్ టాప్ జీపులో నడిరోడ్డుపైనే, తిక్క కుదిర్చిన పోలీసులు



**హైదరాబాద్-నవభూమి:** యువతలో రీల్స్ పిచ్చి బాగా ముదిరిపోతోంది. సోషల్ మీడియాలో తక్కువ సమయంలోనే ఫేమస్ అయ్యేందుకు ప్రమాదాలను కూడా ఏమాత్రం లెక్క చేయకుండా కొందరు లైకులు, షేర్ల కోసం పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నారు. రైల్వే స్టేషన్లు.. బస్ స్టేషన్లు.. మెట్రో స్టేషన్.. ఎయిర్‌పోర్టులు... గుడి.. బడి అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ రీల్స్ చేస్తున్నారు. ఆయుధాలతో రీల్స్ చేయటం చట్ట విరుద్ధం అని తెలిసినా.. కొందరు వ్యూస్ కోసం వెర్రివేషాలు వేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ నగరంలో ఓ యువకుడు ఎయిర్ గన్‌తో రీల్స్ చేశాడు. రోడ్లపై వెళ్లే వాహనదారులు, సాధారణ ప్రజల్ని బయటట్టేలా రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అవి వైరల్‌గా మారగా.. విషయం పోలీసుల దృష్టికి వచ్చింది. రంగంలోకి దిగిన హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీసులు ఒక యువకుడిని అరెస్టు చేశారు.


సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన మొహద్ అఫీజుద్దీన్ (21) వీడియో గ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఇటీవల బంజారా హిల్స్ రోడ్ నెం.1లో బహిరంగంగా ఎయిర్ రైఫిల్‌ను ఉపయోగించాడు. ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తూ డాష్‌బోర్డుపై రైఫిల్‌ను పెట్టి వీడియో తీశాడు. ప్రజలను భయపెట్టేలా ఎయిర్ రైఫిల్‌ను చూపిస్తూ ఇన్‌స్టా రీల్స్ చేశాడు. ఇది చట్ట ప్రకారం నేరం. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చివరకు బంజారాహిల్స్ పోలీసులకు చేరింది. పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని గుర్తించి పట్టుకున్నారు. జీప్ డ్రైవర్‌ను కూడా అరెస్టు చేశారు. ఎయిర్ రైఫిల్. జీపును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు చేసిన పని చట్టవిరుద్ధమని అందుకే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువత ఇలాంటి చర్యలకు పాల్పడితే సీరియస్‌గా తీసుకుని కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. కాగా, ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. కొంత మంది యువకులు పోలీస్ స్టేషన్‌లోనూ రీల్స్ చేశారు. ఇంకొందరు అయితే ప్రాణాలు కూడా కోల్పోయారు. ప్రమాదం అని తెలిసినా.. పిచ్చితో రీల్స్ చేస్తూ విలువైన ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి కడుపుకోతను మిగుల్చుతున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కాపాడిన సెల్ ఫోన్ లైట్.. అసలేం జరిగిందంటే..



**హైదరాబాద్-నవభూమి:** తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ బారిన పడి అనేక మంది లక్షలకు లక్షలు పోగొట్టుకుంటున్నారు. పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయి ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. అయితే అతని సెల్ ఫోన్ లైట్ అతని ప్రాణాలను కాపాడింది. హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వందలు, వేల రూపాయలు పెడితే లక్షలు సంపాదించొచ్చనే సోషల్ మీడియా ప్రమోషన్స్ చూసి ఆకర్షితుడయ్యాడు. ఈ మేరకు బెట్టింగ్ యాప్స్‌లో డబ్బులు పెట్టేందుకు సిద్ధం అయ్యాడు. అప్పటివరకూ సంపాదించిన డబ్బులే కాకుండా స్నేహితుల వద్ద నుంచి సైతం లక్షల రూపాయలు తెచ్చి అందులో పెట్టేశాడు. బెట్టింగ్‌పై మోజుతో చివరికి ఉద్యోగాన్ని సైతం వదిలేసి దానిపైనే ఫోకస్ పెట్టాడు. కానీ, చివరికి అతనికి రూ.3లక్షల అప్పు మిగిలింది. ఇచ్చిన సొమ్ము తిరిగి చెల్లించాలంటూ స్నేహితులు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో చేసేదేమీ లేక ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధం అయ్యాడు. ఈ మేరకు గురువారం రాత్రి 10 గంటల సమయానికి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ శివారుకు వెళ్లాడు. చుట్టుపక్కల గమనించి ఎవ్వరూ లేకపోవడంతో రైల్వే పట్టాలపై పడుకున్నాడు. చివరి సారిగా తన సోదరితో మాట్లాడాలని భావించి ఫోన్ చేశాడు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, బెట్టింగ్ ఆడి రూ.3 లక్షలు అప్పు చేశానని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను రైలు పట్టాలపై పడుకున్నానని, మరికాసేపట్లో చనిపోతున్నట్లు చెప్పుకొచ్చాడు. అయితే అప్పులన్నీ చెల్లిస్తానని బలవన్మరణానికి పాల్పడవద్దంటూ అతని సోదరి నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. అయినా సదరు యువకుడు చనిపోయేందుకే నిర్ణయించున్నట్లు చెప్పాడు. అయితే అదే సమయానికి సికింద్రాబాద్ స్టేషన్‌లో జీఆర్పీ కానిస్టేబుల్ సైదులు, ఆర్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ సురేశ్ విధుల్లో ఉన్నారు. వారికి దూరంగా పట్టాలపై సదరు యువకుడు మాట్లాడుతున్న సెల్ ఫోన్ లైట్ కనిపించింది. దీంతో ఏం జరుగుతుందో అర్థంకాని వారిద్దరూ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. దగ్గరికి వెళ్లి చూడగా పట్టాలపై యువకుడు పడుకుని ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతన్ని కాపాడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. బెట్టింగ్ ఆడి మోసపోయి ప్రాణాలు తీసుకోవద్దంటూ పోలీసులు చెబుతున్నారు.

## రంజాన్ తోఫాలు ఏవండీ..



**హైదరాబాద్-నవభూమి:** రంజాన్ మాసంలో కేసీఆర్ ప్రభుత్వం తోఫాలు ఇస్తూ ముస్లిం కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. కానీ, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి( ప్రభుత్వం ముస్లింలకు తోఫాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు( అన్నారు. ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లేక్‌వ్యూ బంజారాలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు.

ముఖ్య అతిథులుగా మాజీ హెూంమంత్రి మహమూద్ అలీ, మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ముస్లిం సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. ఇఫ్తార్‌లు ప్రజల మధ్య ఉన్న మత సామరస్యానికి ప్రతీకలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 100 రోజుల పనికి వెళ్తున్నారా.. అయితే ఏప్రిల్ 1 నుంచి పెరిగిన వేతనం తీసుకోండి..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు శుభవార్త చెప్పింది కేంద్ర ప్రభుత్వం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కనీస వేతనం రూ.300 నుంచి రూ.307కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన వేతనాన్ని ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి రానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ వేతనం రూ.300 ఉండేది. ప్రతీ సంవత్సరం ఆయా రాష్ట్రాల్లో ఉపాధి హామీ కూలీల వేతనాలను కేంద్రం పెంచుతూ వస్తుంది. ఈసారి తెలంగాణలో కూలీలకు అదనంగా రూ.7 పెంచింది. ఉపాధి హామీ పథకం 2005లో ప్రారంభం కాగా.. అధికారంగా 2006 నుంచి ఆయా రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చింది. నిరుపేద కుటుంబాల వారికి కనీసం 100 రోజుల పని కల్పిస్తూ.. వారి జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఉపాధి లేక చాలా మంది పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లేవారు. ఈ పథకం అమల్లోకి రాగా.. వలసలు తగ్గినట్లు రిపోర్ట్స్ చెబుతున్నాయి.

**కూలీలకు రోజుకు రూ.600 చెల్లించాలి..**

ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలనే డిమాండ్ మొదటి నుంచి ఉంది. ఇటీవల అఖిలభారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.307 ఇవ్వడం వల్ల సగటు కూలీ పెరుగుతున్నా నిత్యావసర రేట్ల పెరుగుదల కారణంగా బతకలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నాడు.

**కొలతలు లేకుండా వేతనాలు..**

వీటితో పాటే.. ఉపాధి హామీ పథకం పనిని రెండు వందల రోజులకు పొడిగించాలని.. కూలీలకు కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని.. టెంట్లు, మెడికల్ కిట్లు వంటివి ఏర్పాటు చేసి.. ఎండాకాలంలో వేడి కారణంగా కూలీలకు మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లోనే మజ్జిగ ప్యాకెట్లను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చల్లటి కబురు చెప్పిన వాతావరణ శాఖ.. మూడు రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ప్రజలు ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ శాఖ రెండు మూడు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. వర్షాలు కురిసే సమయంలో మెరుపులు లేని మోస్తరు వర్షాలు ఉంటాయని తెలిపింది. ఇది ప్రజలకు కొంత ఉపశమనం కలిగిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అత్యధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు. ఏ జిల్లాలో చూసినా ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదు అవుతున్నాయి. ఏప్రిల్, మే నెలలో దంచికొట్టాల్సిన ఎండలు.. మార్చి నెలలో మాడు పగిలేలా చేస్తున్నాయి. ఈ సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. తెలంగాణలో ప్రజలు ఎండల నుండి ఉపశమనం పొందేందుకు కొద్ది రోజుల తర్వాత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకిపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండల కారణంగా ప్రజలు ఇంట్లో నుంచి భయటకు రాలేకపోతున్నారు. అయితే హైదరాబాద్ వాతావరణ శాఖ ఏప్రిల్ 2, 3, 4 తేదీల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# మళ్లీ భూకంపం

**(1వపేజీ తరువాయి)** భవంతులు, వంతెనలు, చారిత్రక కట్టడాలు పేకమేడల్లా కుప్పకూలాయి. రోడ్లు, హైవేలు ఘోరంగా దెబ్బతిన్నాయి. 15 లక్షల మంది జనాభాతో మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే ఈ భారీ విధ్వంసానికి కేంద్ర స్థానంగా నిలిచింది. తాజా సమాచారం ప్రకారం ఈ విలయంలో 1,002 మంది ప్రాణాలు కోల్పోగా, 2,300 మందికి పైగా గాయపడినట్టు, శిథిలాలను తొలగిస్తుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారిక ప్రకటన వెలువడింది. అయితే ఈ సంఖ్య 10,000కు దాటవచ్చని యూఎస్‌జీఎస్ అంచనా వేస్తోంది. పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లో కూడా శుక్రవారం భూప్రకంపనలతో పలు ఇళ్లు, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలు కంపించిపోయాయి. సుమారు 9 మంది మృతి చెందినట్టు చెబుతున్నారు. వరుస భూకంపాలు మయన్మార్‌ను వణికిస్తున్నా యి. ఇప్పటికే వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. వేలాది మంది తీవ్ర గాయాలపాల య్యారు. ఓవైపు సహాయక చర్యలు కొనసాగుతుండగానే.. మరోసారి భూకంపం సంభవించింది.

మయన్మార్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7 భూకంప తీవ్రత నమోదైంది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ఈ భూకంపానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. ఇకపోతే.. శుక్రవారం నాడు సంభవించిన భూకంపం ధాటికి మయన్మార్ జనాలు విలవిల్లాడుతున్నారు. వెయ్యికి పైగా జనాలు మృత్యువాత పడగా.. 2 వేలకు పైగా జనాలు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో.. మళ్లీ భూకంపం సంభవించడంతో.. అక్కడి జనాలు ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. భూకంపం ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మయన్మార్ ప్రజలకు భారత్ అండగా నిలుస్తోంది. బాధిత ప్రజలకు సాయం అందిస్తోంది. తాజాగా ఇండియన్ నావీ షిప్స్ ఐఎన్ఎస్ సాత్పురా, ఐఎన్ఎస్ సావిత్రి ద్వారా 40 టన్నుల నిత్యావసరాలను ఇతర వస్తువులను పంపిస్తున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

# వారిని పట్టించుకోవద్దు..

## సీఎం రేవంత్ హాట్ కామెంట్స్

**కొడంగల్-నవభూమి:** తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో%ా% ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. ఇవాళ(శనివారం) కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని%ా% మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే సాధ్యం..**

అలాగే వికారాబాద్ జిల్లా కొడంగల్ తన నివాసంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జై బాపు..జై భీం..జై సంవిధాన్ జిల్లా సన్నాహక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించడం.. గాంధీని హత్య చేసిన వారిని ప్రోత్సహించేలా మాట్లాడిన దాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. దేశంలో ఇంత మంది



పదవులు అనుభవిస్తున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమని ఉద్ఘాటించారు. దళిత గిరిజన ఆదివాసీ వెనకబడిన వారంతా సమానమనే స్ఫూర్తి అంబేద్కర్‌దని తెలిపారు.

**అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారు..**

'మన కళ్ల ముందు కనిపించే దేవుడు బాబా సాహెబ్ అంబేద్కర్. దేవుడిని నమ్మినా లేకున్నా.. గ్రామంలో గుడి ఉన్నా లేకున్నా అంబేద్కర్ విగ్రహం ఉంటుంది. అలాంటి అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించడం దారుణం. అందుకే ఇలాంటి వారిని.. వారి మాటలను ఖండించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుతో ఈ కార్యక్రమం చేపట్టాం. మీరు ఆశీర్వదించి ఆదరించినందుకే నేను సీఎంగా ఉన్నా. కొడంగల్‌లో ఇంతకు ముందు ఎంత మంది ఎమ్మెల్యేలుగా ఉన్నా.. పెద్ద పదవి ఇవ్వలేదు.. అందుకే అన్ని విధాలుగా కొడంగల్ వెనకబడి పోయింది. సిద్దిపేట సిరిసిల్లా గజ్వేల్‌కు నిధులు తీసుకుని పోవాలని బీఆర్ఎస్ నేతలు కలలు కన్నారు. కొద్ది మంది అమాయకులను రెచ్చగొట్టి వ్యతిరేకత చూపిస్తున్నారు. వారు ఇచ్చిన పరిహారం కన్నా ఎక్కువ పరిహారం.. వారికి ఉద్యోగం వచ్చేలా చేస్తా.. ఒకవేళ స్కిల్ లేకుంటే ట్రైనింగ్ ఇచ్చి..భూములు ఇచ్చిన ప్రతీ ఇంటికీ రెండు ఉద్యోగాలు ఇప్పిస్తా. కొడంగల్‌కు అతి పెద్ద ఉద్యోగం నాకు సీఎం ఉద్యోగం మీరు ఇచ్చారు.. మీకు ఉద్యోగం వచ్చేలా చేసే బాధ్యత నాది' అని సీఎం రేవంత్‌రెడ్డి మాటిచ్చారు.

**కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తా..**

'రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.. ఇంకో రూ.10 వేల కోట్లతో కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తా. నా దగ్గరకు వచ్చిన ప్రతీ వారికీ సాయం చేసిన.. కానీ నేను పైసా కూడా ఎవ్వరిని అడగలేదు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా కొడంగల్ అభివృద్ధికి కలసి రావాలని విజ్ఞప్తి. ఒకప్పుడు రూ.30 వేలకు ఎకరా భూమి ఉన్న కొడంగల్‌లో అభివృద్ధి పనులు జరిగితే కోట్ల రూపాయలకు ఎకరా భూమి అవుతుంది. అప్పుడు అందరూ కోటీశ్వరులు అవుతారు. కుల గణన చేసిన ఘనత మాదే.. దీని వల్ల దామాషా పద్ధతిలో నిధుల కేటాయింపు జరపొచ్చు. మరో పదేళ్లు అధికారం మనదే.. అది కూడా కొడంగల్‌కే ఉంటది. కొంతమంది గుంట నక్కల్లా కూచున్నారు కానీ వారి ఆశలు మాత్రం పూర్తి కావు. ఈ పదేళ్లు మన జీవితంలో చాలా ముఖ్యం.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మన అజాగ్రత్త వల్ల 2018లో వెనకబడ్డం.. కానీ నా అదృష్టాన్ని ఎవ్వరూ గుంజుకోలే.. ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు.. తర్వాత సీఎం అయ్యా. ఈ సారి అసెంబ్లీ సమావేశంలో ప్రతీ రోజూ ఓ మండలం వారికి అసెంబ్లీ సమావేశాల తిలకించే విధంగా చేస్తా.. మా తడాఖా ఏంటో చూపించాలని మిమ్మల్ని అసెంబ్లీకి పిలుస్తా. స్థానిక సంస్థల ఎన్నికలు కలిసి కట్టుగా పని చేయాలి. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**(1వపేజీ తరువాయి)** శ్రవణ్ రావు తాను చేసిన సర్వే ఆధారంగానే పలువురిపై నిఘా ఉంచాలని ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులకు సూచించారని ప్రాథమిక ఆధారాలను బట్టి దర్యాప్తు అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2023 శాననసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చేందుకు కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు వారికి ఆర్థిక వనరులు సమకూర్చుతున్న వ్యాపారులపై నిఘా ఉంచాలని శ్రవణ్ రావు సూచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. శ్రవణ్‌రావును విచారించడం ద్వారా ఈ విషయాలపై స్పష్టత రానున్నట్లు భావిస్తున్నారు.

## మళ్లీ రాజకీయాల్లో పోసాని

**(1వపేజీ తరువాయి)** ఎటువంటి ప్రకటనలు చేయకుండా మౌనాన్ని ఆశ్రయించారు. అయితే ప్రస్తుతం సుదీర్ఘ కాలంపాటు కోర్టులో పోరాడాల్సివున్నందున తనకు రాజకీయ అండ ఉండాలని పోసాని భావిస్తున్నారట. ఆరోగ్యం సరిగా లేకపోవడం, స్థానికంగా లేకపోవడం వల్ల కూడా పోసాని పునరాలోచనకు కారణంగా చెబుతున్నారు. తాను ఒంటరిగా ఉంటే మరిన్ని కష్టాలు పడాల్సివస్తుందన్న భావనతో తిరిగి వైసీపీలో మునుపటిలా యాక్టివ్ గా ఉండాలని పోసాని భావిస్తున్నారట. దీనిపై తన సన్నిహితులతో చర్చిస్తున్నట్లు చెబుతున్నారు.

## 500 ప్రార్థనా స్థలాల వద్ద మాంసం అమ్మకాలపై నిషేధం

**లక్నో-నవభూమి:** నవరాత్రి పర్వదినాల్లో పవిత్రతను కాపాడేందుకు ప్రార్థనా స్థలాల పరిసరాల్లో మాంసం, గుడ్లు అమ్మకాలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది. అక్రమ కబేళాలనుపూర్తిగా మూసివేయాలని కూడా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. రాష్ట్రంలోని 500 మతపరమైన ప్రదేశాల్లోమాంసం అమ్మకాలను పూర్తిగా నిషేధించారు.

శ్రీరామనవమి సందర్భంగా నిషేధిత పదార్థాల (మాంసం, గుడ్లు) అమ్మకాలు జరక్కుండా గట్టి నిఘా వేసేందుకు హెల్త్ అండ్ ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడిన ప్రత్యేక జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పోలీసు అధికారులు, కాలుష్య నివారణ బోర్డు అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, రవాణాశాఖ, కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు కూడా ఉంటారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 6న కబేళాలు మాంసం అమ్మకాలను పూర్తిగా నిషేధించారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై యూపీ మున్సిపల్ కార్పొరేష్ చట్టం, ఫుడ్ సేఫ్టీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు.

అక్రమ కబేళాల మూసివేత, మాంసం అమ్మకాల నిషేధంతో పాటు మతసామరస్యం పాదుకొలిపేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసేందుకు యోగి సర్కార్ పలు చర్యలు చేపట్టింది. చైత్ర నవరాత్రితో సహా పండుగల సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ఆదేశాలిచ్చింది. ఆలయాలు, ప్రార్థనా స్థలాల చుట్టూ పరిశుభ్రత కోసం ప్రత్యేక ప్రచారం సాగించాలని గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. పండుగల్లో భక్తుల రద్దీని నియంత్రించి ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా, ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

## ట్రంప్ ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పనున్న ఎలాన్ మస్క్?

**న్యూయార్క్-నవభూమి:** అమెరికా పొదుపు చర్యల విభాగం డోజ్ నుంచి ఎలాన్ మస్క్ తప్పుకోనున్నారా? తాజా ఇంటర్వ్యూలో మస్క్ వ్యాఖ్యలను చూస్తే ఇదే సందేహం కలుగుతుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తన లక్ష్యానికి చేరువలో ఉన్నానని మస్క్ పేర్కొనడం ప్రస్తుతం అమెరికాలో ఆసక్తికర చర్చకు దారి తీసింది.

టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత మస్క్ ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడికి సలహాదారుగా ఉన్న విషయం తెలిసిందే. అమెరికా ప్రభుత్వ ఖర్చులు తగ్గించే దిశగా సూచనలు సలహాలు అందించే డోజ్ శాఖకు మస్క్ నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటివరకూ డోజ్ శాక సాధించిన పురోగతిపై మస్క్ ఫాక్స్ న్యూస్‌లో పలు వివరాలు వెల్లడించారు. తన పని దాదాపుగా ముగిసినట్టేనని చెప్పుకొచచారు.

ట్రిలియన్ డాలర్ల మేర ప్రభుత్వ ఖర్చును 130 రోజుల్లో తగ్గించే పని దాదాపుగా పూర్తైందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తమ టీమ్ చర్యలతో ప్రభుత్వానికి సగటున రోజుకు 4 బిలియన్ డాలర్ల మేరు పొదుపు అవుతున్నట్టు తెలిపారు. "వృథా, మోసపూరిత ఖర్చులను రోజుకు 4 బిలియన్ డాలర్ల మేర తగ్గించడమే మా లక్ష్యం. ఈ విషయంలో దాదాపుగా విజయం సాధించాము. ఈ పొదుపు చర్యలు లేకపోతే అమెరికా కొంప మునిగేదే" అని కామెంట్ చేశారు. దీంతో, మే నెలాఖరు కల్లా మస్క్ డోజ్ శాఖ నుంచి తప్పుకునే అవకాశాలు ఉన్నాయన్న కామెంట్స్ వినబడుతున్నాయి.

మస్క్‌తో పాటు ఆ శాఖకు చెందిన టాప్ సిబ్బంది ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తాము చేపడుతున్న పలు చర్యల గురించి వివరించారు. ప్రభుత్వ సేవలపై ఎటువంటి ప్రభావం పడకుండా 15 శాతం మేర ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిర్వహణ సమర్థవంతంగా లేదని, వృథా ఖర్చులు పెరిగిపోయాయని అన్నారు. డోజ్ శాఖ చేపట్టిన సిబ్బంది తగ్గింపు, ఆస్తుల అమ్మకం, కాంట్రాక్టుల రద్దు తదితర చర్యలతో అమెరికా ఖజానాకు ఇప్పటివరకూ 115 బిలియన్ డాలర్ల మేర ఆదా అయ్యాయి.

అమెరికా ప్రభుత్వ పాలనలో మస్క్ జోక్యంతో ఆయన కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం తెలిసిందే. టెస్లా కార్ల అమ్మకాలు పడిపోయాయి. దేశవ్యాప్తంగా అనేక మంది టెస్లాను టార్గెట్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనపై పని భారం పెరిగిందని ఇటీవల మస్క్ వ్యాఖ్యానించారు. మొత్తం 17 బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. తన సంస్థలపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయాన్ని కూడా ఆయన అంగీకరించారు.

## టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది: డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి-నవభూమి:** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నేతలు, కార్యకర్తలకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. "1982 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా, ప్రజల గొంతుకగా తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీ. శే శ్రీ నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందన్నారు.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in






## ఘిబ్లీ సృజన అదరహో..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీలో విడుదలైన తాజా ఇమేజ్ జనరేటర్ స్టూడియో ఘిబ్లీ ఆన్‌లైన్‌లో మీమ్స్ ప్రభంజనాన్ని సృష్టిస్తున్నది. యూజర్లు తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, ఇతరుల ఏఐ జనరేటెడ్ చిత్రాలతో సామాజిక మాధ్యమాలను నింపేస్తున్నారు. వీటిని ఘిబ్లీ ట్కస్టైల్ ఇమేజెస్ అంటున్నారు. ఈ ట్రెండ్‌ను ఒడిసి పట్టుకోవడానికి వ్యాపార సంస్థలు కూడా తమ కంటెంట్‌ను ఈ పద్ధతిలోనే ప్రమోట్ చేసుకుంటున్నాయి. బుధవారం విడుదలైన ఈ ఇమేజ్ జనరేటర్ ప్రముఖ జపనీస్ యానిమేషన్ స్టూడియో 'స్టూడియో ఘిబ్లీ' స్ఫూర్తితో ఆర్ట్ వర్క్‌ను సృష్టిస్తుంది. ఈ ఫీచర్ వల్ల యూజర్లు తమ సృజనాత్మకతతో సృష్టించే కంటెంట్ ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలను ముంచెత్తుతున్నది.ఎడారి వేడి గాలిని సూచించే లిబియన్ అరబిక్ పదం నుంచి ఘిబ్లీ అనే పదం వచ్చింది. జపనీస్ యానిమేషన్ స్టూడియో ఘిబ్లీని 1985లో హయావో మియాజకి, ఇసావో టకహట, తోషియో సుజుకి స్థాపించారు. చేతితో గీచే యానిమేషన్, సంక్లిష్టమైన బ్యాక్‌గ్రౌండ్స్, భావోద్వేగపూరితమైన కథనాలకు ఈ స్టూడియో ప్రసిద్ధి పొందింది. ఈ యానిమేషన్ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఫాలోయింగ్ ఉంది. పరిమిత సేవలు..ఈ ట్రెండ్ విపరీతంగా కొనసాగుతుండటంతో ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ గురువారం మాట్లాడుతూ, యూజర్లు అత్యధికంగా ఘిబ్లీని వాడుతుండటంతో తమ కంపెనీ వనరులు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. జీపీయూలు కరిగిపోతున్నాయన్నారు. ఈ ఫీచర్‌కు తాత్కాలికంగా స్పీడ్ లిమిట్స్ పెడుతున్నట్లు తెలిపారు.

## సైబర్ మోసంలో 50 లక్షలు పోగొట్టుకున్న వృద్ధ దంపతులు ఆత్మహత్య



**బెంగళూరు-నవభూమి:** వృద్ధ దంపతులు సైబర్ మోసానికి గురయ్యారు. రూ.50 లక్షలు పోగొట్టుకున్నారు. సంతానం లేకపోవడంతో ఎవరిపై ఆధార పడటం ఇష్టం లేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. జరిగిన సైబర్ మోసం గురించి సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఈ విషాద సంఘటన జరిగింది. 82 ఏళ్ల డియోగ్జెరోన్ శాంతన్ నజరెత్, 79 ఏళ్ల ఫ్లావియానా వృద్ధ దంపతులు. ఖానాపూర్‌లోని బీడీ గ్రామంలో వారు నివసిస్తున్నారు. మార్చి 27న ఫ్లావియానా బెడ్‌పై మరణించి ఉండటాన్ని పొరుగువారు గమనించారు. రిటైర్డ్ మహారాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్ ఉద్యోగి అయిన డియోగ్జెరోన్ శాంతన్ మృతదేహాన్ని ఆ ఇంటి అండర్ గ్రౌండ్ నీటి ట్యాంక్‌లో గుర్తించారు. ఆయన మెడ, చేతి మణికట్టుపై కత్తి గాయాలున్నాయి.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డియోగ్జెరోన్ శాంతన్ రాసిన సూసైడ్ నోట్‌ను పరిశీలించారు. సుమిత్ బిర్రా, అనిల్ యాదవ్ పేర్లను ఆ నోట్‌లో ఆయన పేర్కొన్నారు. అందులోని వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన టెలికాం డిపార్ట్‌మెంట్ అధికారిగా చెప్పుకున్న సుమిత్ బిర్రా అనే వ్యక్తి డియోగ్జెరోన్‌కు ఫోన్ చేశాడు. ఆయన పేరు మీద మోసపూరితంగా సిమ్ కార్డు కొనుగోలు చేసినట్లు తెలిపాడు. వేధింపులు, అక్రమ ప్రకటనలకు ఆ సిమ్ కార్డును వినియోగిస్తున్నట్లు ఆరోపించాడు.ఆ తర్వాత క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన అనిల్ యాదవ్ వ్యక్తికి ఫోన్ కాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేశాడు. సిమ్ కార్డ్ దుర్వినియోగంపై చట్టపరమైన పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని డియోగ్జెరోన్ శాంతన్‌ను అతడు బెదిరించాడు. ఆయన ఆస్తి, ఆర్థిక వివరాలను అడిగి తెలుసుకున్నాడు. భయపెట్టి, వేధించి రూ. 50 లక్షలకు పైగా వసూలు చేశారు.మరోవైపు సైబర్ నేరగాళ్లు తమను మరింతగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని డియోగ్జెరోన్ శాంతన్ ఆ సూసైడ్ నోట్‌లో ఆరోపించారు. జూన్ 4న రూ.7.15 లక్షలకు గోల్డ్ లోన్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. 'ఆ అప్పు తీర్చాలి. బంగారాన్ని విక్రయించాలి. ఆ డబ్బును వారికి చెల్లించాలి' అని ఆ నోట్‌లో రాసి ఉంది.అలాగే తన స్నేహితుల నుంచి అప్పుగా డబ్బు తీసుకున్నట్లు డియోగ్జెరోన్ శాంతన్ ఆ నోట్‌లో ప్రస్తావించారు. భార్య బంగారు గాజులు, చెవిపోగులు విక్రయించి వారికి తిరిగి చెల్లించాలని అభ్యర్థించారు. 'మేం వృద్ధులం. మమ్మల్ని ఆదుకునే వారు ఎవరూ లేరు. ఎవరి దయాదాక్షిణ్యాలపై బతకడం ఇష్టం లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఆ నోట్‌లో ఉంది. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థుల చదువు కోసం తమ మృతదేహాలను డొనేట్ చేయాలని అందులో కోరారు.కాగా, సైబర్ నేరగాళ్లతో జరిపిన ఆర్థిక లావాదేవీల వివరాలను డియోగ్జెరోన్ మొబైల్ ఫోన్‌లో పోలీసులు గుర్తించారు. ఆ మొబైల్ ఫోన్, సూసైడ్ నోట్, ఆత్మహత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన భార్య ఫ్లావియానా విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. వృద్ధ దంపతుల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూసైడ్ నోట్‌లో పేర్కొన్న ఇద్దరు నిందితులపై ఆత్మహత్యకు ప్రేరేపించడం, సైబర్ మోసం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## వివాదంలో మోహన్‌లాల్ 'ఎల్ 2 ఎంపురాన్'..

### హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించిన ఆర్‌ఎస్‌ఎస్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోధ్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది.భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహోమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళ్తుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.

## భద్రత ఉండే కంటోన్మెంట్‌లో.. ఐఏఎఫ్ సివిల్ ఇంజినీర్‌ను కాల్చి చంపిన దుండగుడు

**లక్నో-నవభూమి:**అత్యంత భద్రత ఉండే కంటోన్మెంట్‌లోని క్వార్టర్స్‌లో నివసిస్తున్న భారత వైమానిక దళం (ఐఏఎఫ్) సివిల్ ఇంజినీర్‌ను ఒక దుండగుడు కాల్చి చంపాడు. ఐఏఎఫ్ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కలకలం రేపిన ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ సంఘటన జరిగింది. బీహార్‌లోని రోహ్‌తాస్ జిల్లాకు 51 ఏళ్ల సత్యేంద్ర నారాయణ్ మిశ్రా, ఐఏఎఫ్‌లో సివిల్ ఇంజినీర్. ప్రయాగ్‌రాజ్ కంటోన్మెంట్ ప్రాంతంలోని ఎయిర్‌ఫోర్స్ క్వార్టర్స్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు.కాగా, శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మిశ్రా నివాసం వద్దకు వచ్చాడు. గార్డెన్ బయట నుంచి పేరుతో ఆయనను పిలిచాడు. బెడ్ రూమ్‌లో ఉన్న మిశ్రా కిటికీ తెరిచి చూశాడు.

## దిశా సాలియన్ కేసులో షాకింగ్ ట్విస్ట్.. ఆదిత్య ఠాక్రే కాదు ఆమె తండ్రే అసలు కారకుడు?



**న్యూఢిల్లీ-నవభూమి:**దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్యకు వారం రోజుల ముందే.. ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇటీవలే ఆమె తండ్రి సతీష్ సాలియన్ బాంబే హైకోర్టుకు వెళ్లి.. తన కుమార్తెపై హత్యాచారం జరిగిందని చెప్పారు. ఈ కేసును మరోసారి విచారించాలంటూ కోరారు. అయితే దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు తాజాగా షాకింగ్ కామెంట్లు చేశారు. దిశా సాలియన్ కావాలనే ఆత్మహత్య చేసుకున్నారని.. ముఖ్యంగా ఆమె చనిపోవడానికి నెల ముందు నుంచే తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని పేర్కొన్నారు. అందుకు కారణం ఆమే తండ్రేనంటూ బాంబ్ పేల్చారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాలీవుడ్ నటుడు సుషాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14వ తేదీన ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు విడిచారు. ఈ ఘటన జరగడానికి వారం రోజుల ముందే ఈయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా జూన్ 8వ తేదీన ముంబయిలోని తన భవనంపై నుంచి దూకి మరీ బలవన్మరణానికి పాల్పడ్డారు. వీరిద్దరూ వారం రోజుల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగింది. కావాలనే ఎవరో వీరిద్దరినీ హత్య చేశారంటూ ఆరోపణలు వచ్చాయి.అయితే దిశా సాలియన్ కేసులో మాత్రం ఆమె తండ్రి సతీష్ సాలియన్.. మృతి తర్వాత ఆమెను ఎవరూ హత్య చేయలేదని అన్నారు. ఆమెనే ఆత్మహత్యకు పాల్పడిందంటూ చెప్పుకొచ్చారు. కానీ ఆమె చనిపోయిన ఇన్నేళ్ల తర్వాత బాంబై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడే తన కుమార్తెపై హత్యాచారం జరిగిందని.. మరోసారి దర్యాప్తుకు ఆదేశించాలంటూ న్యాయస్థానాన్ని వేడుకున్నారు. ముఖ్యంగా ఈ కేసులో శివసేన నేత ఆదిత్య ఠాక్రేపై కేసు నమోదు చేసి.. కస్టోడియన్ విచారణ చేయాలని కోరారు.ఈక్రమంలోనే గతంలో దర్యాప్తు చేసిన ముంబయి పోలీసులు షాకింగ్ కామెంట్లు చేశారు. దిశా సాలియన్ ఆత్మహత్య చేసుకోవడానికి కొన్ని రోజుల ముందు నుంచే తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని వివరించారు. ముఖ్యంగా ఆమె తండ్రి సతీష్ సాలియన్.. తన డబ్బును వృధాగా ఖర్చు చేస్తున్నాడని, ఏమీ అనలేక తనతో తానే మదను పడుతున్నట్లు ఆమె స్నేహితులకు చెప్పిందని వెల్లడించారు. అలాగే కొందరు ప్రియమిత్రులతో జరిగిన గొడవలు, ఆమె చేసిన కొన్ని ప్రాజెక్టులు విఫలం కావడంతో మరింత కుంగిపోయిన ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని వెల్లడించారు.ఈ విషయం కాస్తా వెలుగులోకి రావడంతో.. ఆదిత్య ఠాక్రే కాదు ఆమె తండ్రి వల్లే దిశా సాలియన్ ఆత్మహత్య చేసుకుందా అంటూ నెటిజెన్లు ప్రశ్నిస్తున్నారు. చూడాలి మరి దిశా సాలియన్ తండ్రి అభ్యర్థన మేరకు మళ్లీ ఈ కేసును దర్యాప్తు చేస్తారా లేక ఆపేస్తారా అనేది.


## దిశా సాలియన్ కేసులో షాకింగ్ ట్విస్ట్.. ఆదిత్య ఠాక్రే కాదు ఆమె తండ్రే అసలు కారకుడు?



**న్యూఢిల్లీ-నవభూమి:** దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్యకు వారం రోజుల ముందే.. ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇటీవలే ఆమె తండ్రి సతీష్ సాలియన్ బాంబే హైకోర్టుకు వెళ్లి.. తన కుమార్తెపై హత్యాచారం జరిగిందని చెప్పారు. ఈ కేసును మరోసారి విచారించాలంటూ కోరారు. అయితే దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు తాజాగా షాకింగ్ కామెంట్లు చేశారు. దిశా సాలియన్ కావాలనే ఆత్మహత్య చేసుకున్నారని.. ముఖ్యంగా ఆమె చనిపోవడానికి నెల ముందు నుంచే తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని పేర్కొన్నారు. అందుకు కారణం ఆమే తండ్రేనంటూ బాంబ్ పేల్చారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

బాలీవుడ్ నటుడు సుషాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14వ తేదీన ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు విడిచారు. ఈ ఘటన జరగడానికి వారం రోజుల ముందే ఈయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా జూన్ 8వ తేదీన ముంబయిలోని తన భవనంపై నుంచి దూకి మరీ బలవన్మరణానికి పాల్పడ్డారు. వీరిద్దరూ వారం రోజుల వ్యవదిలోనే ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగింది. కావాలనే ఎవరో వీరిద్దరినీ హత్య చేశారంటూ ఆరోపణలు వచ్చాయి.

%అయితే దిశా సాలియన్ కేసులో మాత్రం ఆమె తండ్రి సతీష్ సాలియన్.. మృతి తర్వాత ఆమెను ఎవరూ హత్య చేయలేదని అన్నారు. ఆమెనే ఆత్మహత్యకు పాల్పడిందంటూ చెప్పుకొచ్చారు. కానీ ఆమె చనిపోయిన ఇన్నేళ్ల తర్వాత బాంబై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడే తన కుమార్తెపై హత్యాచారం జరిగిందని.. మరోసారి దర్యాప్తుకు ఆదేశించాలంటూ న్యాయస్థానాన్ని వేడుకున్నారు. ముఖ్యంగా ఈ కేసులో శివసేన నేత ఆదిత్య ఠాక్రేపై కేసు నమోదు చేసి.. కస్టోడియన్ విచారణ చేయాలని కోరారు.ఈక్రమంలోనే గతంలో దర్యాప్తు చేసిన ముంబయి పోలీసులు షాకింగ్ కామెంట్లు చేశారు. దిశా సాలియన్ ఆత్మహత్య చేసుకోవడానికి కొన్ని రోజుల ముందు నుంచే తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని వివరించారు. ముఖ్యంగా ఆమె తండ్రి సతీష్ సాలియన్.. తన డబ్బును వృధాగా ఖర్చు చేస్తున్నాడని, ఏమీ అనలేక తనతో తానే మదను పడుతున్నట్లు ఆమె స్నేహితులకు చెప్పిందని వెల్లడించారు. అలాగే కొందరు ప్రియమిత్రులతో జరిగిన గొడవలు, ఆమె చేసిన కొన్ని ప్రాజెక్టులు విఫలం కావడంతో మరింత కుంగిపోయిన ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని వెల్లడించారు.ఈ విషయం కాస్తా వెలుగులోకి రావడంతో.. ఆదిత్య ఠాక్రే కాదు ఆమె తండ్రి వల్లే దిశా సాలియన్ ఆత్మహత్య చేసుకుందా అంటూ నెటిజెన్లు ప్రశ్నిస్తున్నారు. చూడాలి మరి దిశా సాలియన్ తండ్రి అభ్యర్థన మేరకు మళ్లీ ఈ కేసును దర్యాప్తు చేస్తారా లేక ఆపేస్తారా అనేది.


## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదు..

### ఆర్‌జీకార్ ఘటనపై కోర్టుకు సీబీఐ నివేదిక




**న్యూఢిల్లీ-నవభూమి:** కోల్‌కతా ఆర్‌జీకార్ వైద్య కళాశాల ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్య కేసు దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరుపుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కోల్‌కతా హైకోర్టుకు తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదని పేర్కొంది. దర్యాప్తు సమయంలో సేకరించిన అన్ని ఆధారాలు, నిపుణుల అభిప్రాయాలు వైద్యురాలిపై జరిగింది సామూహిక అత్యాచారం కాదని సూచిస్తున్నాయని స్పష్టం చేసింది.సీబీఐ తరపున న్యాయవాది డిప్యూటీ సొలిసిటర్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ ఘటనాస్థలం నుంచి సేకరించిన అన్ని డీఎన్ఏ నమూనాలకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులతో కూడిన 14 మంది సభ్యుల మెడికల్ బోర్డు ఈ పరీక్ష ఫలితాలను పరీక్షించిందన్నారు. ఏ ఫోరెన్సిక్ ఆధారాలు కూడా సామూహిక అత్యాచారం జరిగినట్లు నిర్ధారించలేదని స్పష్టం చేశారు. డీఎన్ఏ ప్రొఫైలింగ్ దోషిగా తేలిన నిందితుడు సంజయ్ రాయ్ ప్రమేయాన్ని మాత్రమే నిర్ధారించినట్లు కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సాక్ష్యాలు నాశనం చేయడంతో పాటు పలువురి అధికారుల ప్రమేయం ఉందనే ఆరోపణలపై విచారణ జరుగుతోంద న్నారు.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్ రాయ్‌ని ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది.ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి శిక్ష ఖరారు చేసింది. అతడికి జీవితఖైదు విధిస్తూ ఈ ఏడాది జనవరి 20న తీర్పు వెలువరించింది. అతడికి రూ.50 వేలు జరిమానా కూడా విధించింది. అంతేకాదు బాధిత కుటుంబానికి రూ.17లక్షల పరిహారం ఇవ్వాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, కోర్టు తీర్పుపై బాధిత కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలంటూ వైద్యురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## నన్నే పేరు పెట్టి పిలుస్తావా.. ఇక పిలవనంటూ 100 సార్లు

### ఇంపోజిషన్ రాస్కురా..: ఉద్యోగికి సీఈఓ షాక్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉద్యోగం చేసే చోట ఏమైనా తప్పులు చేసినా, మేనేజర్లు, సీఈఓలకు నచ్చినట్లుగా ప్రవర్తించకపోయినా..సాలరీలు కట్ చేయడమో, ఉద్యోగం నుంచి తీసేయడమో చేస్తారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే సీఈఓ అయితే తన కంపెనీలోని ఓ సీనియర్ ఉద్యోగి షాకింగ్ పనిష్మెంట్ ఇచ్చారు. ఉద్యోగంలోంచి తీసేయకుండా, శాలరీ కట్ చేయకుండా.. స్కూళ్లో పిల్లలకు ఇచ్చినట్లుగా 100 సార్లు ఇంపోజిషన్ రాస్కుని రమ్మని చెప్పారు. ఉద్యోగి కూడా చేసేదేమీ లేక సీఈఓ చెప్పినట్లు విని ఇంపోజిషన్ రాస్కుని వచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఒక కంపెనీకి చెందిన మహిళా సీఈఓను.. అక్కడే పని చేసే ఓ సీనియర్ మహిళా ఉద్యోగి పేరు పెట్టి పిలుస్తోందట. అయితే ఏడాది కాలంగా ఆమె ఇలాగే పిలుస్తుండగా.. సీఈఓకు అది ఏమాత్రం నచ్చడం లేదట. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పలేక ఆమె ముఖం మాడ్చుకుంటున్నారు. కానీ అనుకోకుండా ఇటీవలే ఉద్యోగులు అందరితో సీఈఓ మీటింగ్ పెట్టగా.. అక్కడే సదరు ఉద్యోగి అందరి ముందు సీఈఓను పేరు పెట్టి పిలిచారట. దీంతో తీవ్ర కోపోద్రేకానికి గురైన సీఈఓ ఇంకోసారి మీరు నన్ను పేరు పెట్టి పిలవొద్దని చెప్పారట.

అంతటితో ఆగకుండా ఓ శిక్షను కూడా విధించారు. ముఖ్యంగా నేను మిమ్మల్ని ఇంకోసారి పేరు పెట్టి పిలవను మేడమ్ అంటూ 100 సార్లు ఇంపోజిషన్ రాస్కు రమ్మని వివరించారు. అయితే దాన్ని కంపెనీ వాట్సాప్ గ్రూపులో పెట్టమని కూడా చెప్పారట. అయితే చెప్పింది సీఈఓ కాబట్టి.. ఇచ్చిన ఇంపోజిషన్ రాయకపోతే ఉద్యోగంలోంచి తీసేస్తారేమోనని భయపడ్డ సీనియర్ ఉద్యోగి 100 సార్లు ఇంపోజిషన్ రాశారట. అంతేకాకుండా సీఈఓ ఆదేశాల మేరకు దాన్ని కంపెనీలో గ్రూపులో కూడా పెట్టారట. అది చూసిన ఉద్యోగులు అంతా షాక్ అయ్యారు.

ముఖ్యంగా అదే కంపెనీలో పని చేసే ఓ యువకుడు.. తన స్నేహితుడికి ఈ విషయాన్ని చెప్పారు. అయితే మిత్రుడు చెప్పిన ఈ విషయం విన్న వ్యక్తి షాక్ అయి దాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన స్టోరీ నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. సదరు వ్యక్తి తన కంపెనీలో జరిగిన విషయాన్ని వివరిస్తున్న స్క్రీన్ షాట్లను సైతం పెట్టారు. ఇది చూసిన నెటిజెన్లు అంతా ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. రాజీనామా చేయడానికి బదులుగా ఇంపోజిషన్ ఎందుకు రాశారని కొందరు, మేడమ్ అని పిలిస్తే సరిపోయేదానికి ఇంత పెద్ద గొడవ ఎందుకు చేసుకున్నారని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. అలాగే కంపెనీ పేరు చెప్పండి బ్రో.. నేను అస్సలే జాయిన్ అవ్వను అంటూ మరో నెటిజెన్ రాసుకొచ్చాడు.

## స్మార్ట్ ఫోన్ బానిసలు!.. రోజుకు ఐదారు గంటలు సోషల్ మీడియాకే అంకితం



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతీయుల్లో చాలా మంది స్మార్ట్ ఫోన్లకు బానిసలయ్యారు. రోజుకు ఐదారు గంటలు సోషల్ మీడియాకే అంకితమైపోతున్నారు. గ్లోబల్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ ఈవై విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం 2024లో భారతీయులు గతంలో ఎన్నడూ లేని విధంగా స్మార్ట్‌ఫోన్లపైన వెచ్చించే ఐదు గంటల్లో దాదాపు 70 శాతం సమయాన్ని సోషల్ మీడియా, వీడియో స్ట్రీమింగ్, గేమింగ్‌కే కేటాయిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. మొట్టమొదటిసారి డిజిటల్ ప్లాట్‌ఫారాలు టెలివిజన్‌ను కూడా అధిగమించిన విషయాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది.

భారతీయుల ఆన్‌లైన్‌లో గడుపుతున్న సమయం పెరుగుతుండడంతో మెటా, అమెజాన్ వంటి ప్రపంచ టెక్ దిగ్గజాల మధ్య పోటీ కూడా పెరుగుతోంది. ఒకపక్క డిజిటల్ మీడియా వ్యాపారం విస్తరిస్తుండగా టెలివిజన్, ప్రింట్, రేడియో వంటి సంప్రదాయ మీడియా రెవెన్యూ, మార్కెట్ వాటా 2024లో దిగజారడం గమనార్హమని ఆ నివేదిక వెల్లడించింది.

మన స్క్రీన్ టైమ్ రికార్డులివి!

స్మార్ట్ ఫోన్ యూజర్ల సంఖ్య – 120 కోట్లు

ఇంటర్నెట్ వినియోగదారులు – 85 కోట్లు

నిరుడు భారతీయులు స్మార్ట్‌ఫోన్లలో గడిపిన మొత్తం కాలం %–% 1.1 లక్షల కోట్ల గంటలు

ఎక్కువగా చూస్తున్నది – సోషల్ మీడియా, గేమింగ్, వీడియోలు

5జీ నెట్‌వర్క్ యూజర్లు వాడుతున్న నెట్– నెలకు సుమారు 21.2 జీబీ

ప్రపంచంలో రోజువారీ స్క్రీన్ టైమ్‌లో భారత్ ర్యాంక్ %– 3

%ఆసక్తికర అంశాలు

జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్ వంటి వాటికి 100 మిలియన్ల పెయిడ్ యూజర్లు పెరిగారు.

కంటెంట్‌ను యూజర్లు వీక్షించేలా చేయడంలో కృత్రిమ మేధ కూడా తన వంతు పాత్ర పోషిస్తున్నది.

## నేపాల్ ప్రజలు ఎందుకు మళ్లీ రాచరికం కోరుకుంటున్నారు..?



**ఖట్మాండు-నవభూమి:** నేపాల్‌లోని ఖాట్మండులో రాచరికం కావాలని కోరుతూ అనేక మంది ప్రజలు రోడ్డెక్కారు. అయితే వీరిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. నిరసనకారులు గొడవకు దిగారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘటనలు చెలరేగాయి. ఇప్పటికే వీటి వల్ల ఇద్దరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అయితే ఇన్నాళ్లూ ప్రజస్వామ్య దేశంగా ఉన్న నేపాల్ లో ఇప్పుడు.. రాచరికాన్ని పునరుద్ధరించాలని,వేద సనాతన హిందూ రాష్ట్రంగా తిరిగి స్థాపించాలని, ప్రాంతీయ వ్యవస్థను రద్దు చేయాలని ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.నేపాల్ అనే హిమాలయ దేశం గతంలో హిందూ రాజ్యంగా పేరుగాంచింది. 2008లో రాజరికం రద్దయినప్పటి నుంచి అక్కడ ప్రజాస్వామ్యం అమల్లోకి వచ్చింది. అయితే ఈ కాలంలో పాలన విషయంలో అనేక అనిశ్చితులు చోటుచేసుకోవడంతో మళ్లీ రాజశక్తిని తిరిగి తీసుకురావాలనే డిమాండ్ బలపడుతోంది. ప్రజాస్వామిక పాలన విఫలమైందనే భావనతో చాలా మంది నేపాలీలు రాజరికం పునరుద్ధరణకు మద్దతు తెలుపుతున్నారు.

**రాజరికాన్ని తిరిగి కోరుకోవడానికి ప్రధాన కారణాలు**

**1. రాజకీయ అస్థిరత – పదే పదే ప్రభుత్వ మార్పులు**

2008లో రాజరికాన్ని రద్దు చేసినప్పటి నుంచి అనేక ప్రభుత్వాలు ఏర్పడి కూలిపోయాయి. నయా రాజ్యాంగం (2015) వచ్చినప్పటికీ.. నేపాల్‌లో రాజకీయ స్థిరత లేకుండా పోయింది. 16 ఏళ్లలో 30కి పైగా ప్రధాన మంత్రులు మారిపోయారు. దీని వల్ల ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో నమ్మకం, ఆశ తగ్గిపోయాయి.

**2. అభివృద్ధి లోపం, అవినీతి పెరుగుదల**

ప్రజాస్వామిక ప్రభుత్వం అభివృద్ధిని నిర్ధారించడంలో విఫలమైంది. అలాగే అవినీతి కూడా విపరీతంగా పెరిగింది. రాజకీయ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారనే భావన ప్రజల్లో బలపడింది. మౌలిక సదుపాయాలు, రోడ్లు, ఉద్యోగ అవకాశాలు మెరుగు పడలేదనే అసంతృప్తి కూడా జనాల్లో ఎక్కువగా ఉంది.

**3. రాజరికంలో మళ్లీ విశ్వాసం భక్తిభావం**

నేపాల్ ప్రపంచంలోనే ఒకటైన హిందూ రాజ్యంగా ఉండేది. 2008లో రాజరికం తొలగించడంతో హిందూ మత ప్రాతినిధ్యం తగ్గిపోయిందనే భావన ప్రజల్లో ఏర్పడింది. ఈక్రమంలోనే రాజ కుటుంబం వైపు మళ్లీ ఆశలు పెరుగుతున్నాయి. ఎందుకంటే.. రాజులు మతాన్ని, సంప్రదాయాలను పరిరక్షించేవారని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.

**ప్రజాస్వామ్య పాలన నేపాల్‌ను ఎలా ప్రభావితం చేసింది?**

2008లో నేపాల్ రాజ్యాంగం మార్చి సంపూర్ణ ప్రజాస్వామిక దేశంగా మారింది. అయితే ఈ 16 ఏళ్లలో ప్రజాస్వామ్యం ఆశించిన ఫలితాలను అందించలేకపోయింది. ప్రధానమైన ప్రజాస్వామిక ప్రభుత్వాల విఫలతలు

పదే పదే ప్రభుత్వ మార్పులు.. ప్రభుత్వం ఎప్పటికప్పుడు మారుతుండటంతో దేశ అభివృద్ధి కుదుటపడలేదు.

అవినీతి పెరిగింది.. నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేసారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
ఆదివారం
30। మార్చి। 2025



## షడ్రుచుల సమ్మేళనం



జనక మోహనరావు

"ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. అవి తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. ఉగాది పచ్చడి అనేది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సంప్రదాయంలో తయారు చేసే ఒక ప్రత్యేకమైన వంటకం. ఇది కేవలం ఆహార పదార్థం మాత్రమే కాదు, జీవితంలోని వివిధ రుచులను, అనుభవాలను సూచించే ఒక సాంకేతిక వంటకంగా భావిస్తారు. ఈ పచ్చడిలో సాధారణంగా ఆరు రకాల రుచులు కలిసి ఉంటాయి, ఇవి జీవితంలోని సుఖ-దుఃఖాలను ప్రతిబింబిస్తాయి. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది. "వసంతం వచ్చింది, ప్రకృతి పచ్చదనంతో నవ్వుతోంది!" ఉగాదితో వసంత ఋతువు ప్రారంభమవుతుంది. ఈ ఋతువు ప్రకృతి పునరుజ్జీవనాన్ని, కొత్త ప్రారంభాలను సూచించే ఋతువు. వసంతకాలం ప్రకృతిలో అనేక అందమైన మార్పులను తెస్తుంది. ప్రకృతికి కొత్త జీవితాన్ని తెస్తుంది. వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉంటుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. ప్రకృతి అత్యంత మనోహరంగా, రంగురంగులతో ఉంటుంది. ఈ కాలం ప్రకృతికి ఒక నవ్యత్వాన్ని, తాజాదనాన్ని తెస్తుంది. ప్రకృతి అంతటా పచ్చదనంతో రంగురంగుల పూలతో వికసిస్తాయి. ఇది ప్రకృతికి అందమైన రూపాన్ని ఇస్తుంది. మందార, బంగారు పువ్వు, జాజి, చంపకం, నారింజ పూలు వంటి పువ్వులు వికసిస్తాయి.



## స్వస్థతే సురక్ష!

దేశంలో వైద్య విద్య, ఆరోగ్య సిబ్బంది శిక్షణ ప్రమాణాల మెరుగుదలకు ఉద్దేశించిన 'ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన'ను రెండేళ్లపాటు పొడిగించే ప్రతిపాదనకు కేంద్రమంత్రి మండలి తాజాగా ఆమోదముద్ర వేసింది. ఆ మేరకు 2020 సంవత్సరం నాటికి మొత్తం ఇరవై అఖిల భారత వైద్యవిజ్ఞాన (ఎయిమ్స్) సంస్థల్ని నెలకొల్పాలని మోదీ ప్రభుత్వం లక్షిస్తోంది. దిల్లీలోని 'ఎయిమ్స్' తరహాలో భోపాల్, భువనేశ్వర్, జోధ్‌పూర్, పట్నా, రాయ్‌పూర్, రిషీకేశ్‌లలో ప్రతిష్ఠాత్మక సంస్థల నిర్మాణ ప్రక్రియకు పద్నాలుగేళ్ల క్రితం వాజ్‌పేయీ జమానాలో బీజావాపనమైంది. వాటి సంఖ్యను రెండు పదులకు పెంపొందింపజేయడంలో భాగంగా ప్రస్తుత యోజన విస్తరణ- తెలుగు రాష్ట్రాలతోపాటు అసోం, బిహార్, హిమాచల్, పంజాబ్, గుజరాత్ తదితర ప్రాంతాలకూ తీపికబురు. పనిలో పనిగా 73 వైద్య కళాశాలల స్థాయీ ప్రమాణాల పెంపుదలకు సంకల్పించిన కేంద్రం చొరవ వల్ల ఆయా రాష్ట్రవాసులకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఒక్కో 'ఎయిమ్స్'తోపాటు సుమారు వెయ్యి పడకల ఆసుపత్రి, అనుబంధ వైద్య కళాశాల, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు సాకారమై ఆరోగ్య సంరక్షణ నిపుణుల కొరత ఉపశమిస్తుందని కేంద్రం అభయమిస్తోంది. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన పొడిగింపు నిమిత్తం రెండేళ్ల కాలానికి కేంద్రం చేసిన కేటాయింపు రూ.14,832 కోట్లు. అఖిల భారత వైద్యవిజ్ఞాన సంస్థల నిర్మాణం, వివిధ సదుపాయాల కల్పన, నిర్వహణ బాధ్యతలన్నింటినీ కేంద్రమే నిభాయించనుంది. ఈ నిర్ణయం కోసం కళ్లు కాయలు కాచేలా నిరీక్షించిన రాష్ట్రాలకిది ఉపశమన కారకమే అయినా, దేశవ్యాప్తంగా వైద్యరంగ వాస్తవిక అవసరాల ద ృష్ట్యా ప్రభుత్వాలు వడివడిగా పూడ్చాల్సిన కంతలెన్నో ఉన్నాయి. పట్టాలు తప్పిన దేశారోగ్యాన్ని గాడిన పెట్టేలా దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక అమలుకు పాలకశ్రేణులు చురుగ్గా ముందడుగు వేయాల్సి ఉంది!

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల ప్రకారం, ప్రతి వెయ్యిమంది జనాభాకు కనీసం ఒక వైద్యుడు ఉండాలి. భారత్ ఆ నిష్పత్తిని అందిపుచ్చుకోగల అవకాశం కనుచూపు మేరలో కానరావడం లేదు. సుమారు ఎనిమిది లక్షల మంది డాక్టర్లున్న దేశంలో ఏటా దాదాపు 55 వేలమంది వైద్య పట్టభద్రులు రూపొందుతున్నా- మరో ఏడున్నర లక్షల మందికి కొరత పీడిస్తోంది. ఉన్న వైద్యుల్లోనూ 80 శాతం పట్టణ ప్రాంతాలకే పరిమితమయ్యారు. పర్యవసానంగా, ఎకాయెకి 72 శాతం జనాభాలో ఎక్కువమంది సక్రమ ఆరోగ్య సేవలకు నోచుకోవడం లేదు. జనాభా-వైద్యుల నిష్పత్తి ప్రాతిపదికన రష్యా, యూకే, అమెరికా, జపాన్, చైనా ప్రభ ృత దేశాల సరసన భారత్ ఏళ్ల తరబడి వెలాతెలాపోతోంది. ముఖ్యంగా పల్లెపట్టుల్లో వైద్యసేవల పకడ్బందీ విస్తరణ పేరిట ఎన్నెన్ని యోజనలు కొలువుతీర్చినా- గ్రామీణ భారతావని సరైన ఆరోగ్య సంరక్షణ దక్కక కునారిల్లుతోంది. ఆ మధ్య దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్షేత్రస్థాయి సమాచారం సేకరించి క్రోడీకరించిన 'సమగ్ర ఆరోగ్య చిత్రం' వైద్యసిబ్బంది కొరతను కళ్లకు కట్టింది. భారత్‌లో 25,300 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. అందులో రెండువేలకు పైగా, ఒక్క డాక్టరైనా లేకుండా నెట్టుకొస్తున్నాయి! నియామకాలు జరిగిన చోట్లా పర్యవేక్షణ కొరవడి సక్రమ ఆరోగ్యసేవలు ఎండమావుల్ని తలపిస్తున్నాయి. టీకాలతో నియంత్రించగల వ్యాధులూ దేశంలో ఏటా అయిదు లక్షల మంది శిశువుల్ని పొట్టన పెట్టుకోవడానికి కారణమదే. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థల్ని ఇరవైకి పెంచినంతనే, గ్రామీణ ప్రాంతాల్లో కుప్పకూలిన ఆరోగ్య వ్యవస్థ అమాంతం తెప్పరిల్లగల అవకాశం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆస్పత్రులు, జిల్లా వైద్యాలయాలు- వసతులు, వనరులు, వైద్యసిబ్బందికి లోటు లేకుండా నిలదొక్కుకున్నప్పుడే నిరుపేదలకు ఆరోగ్యధీమా దక్కుతుంది!


విశ్వవ్యాప్త మానవాళిలో రమారమి 17 శాతం భారత్‌లోనే పోగుపడింది. అంతర్జాతీయ వ్యాధుల భారంలో 20 శాతం, నవజాత శిశు మరణాల్లో 27 శాతం, అయిదేళ్లలోపు పిల్లల చావుల్లో 21 శాతం ఇండియా పద్దులోనే జమపడుతున్నాయి. ఆరోగ్య సంరక్షణ చర్యల్లో ప్రాంతాల మధ్య అసమానతల్ని తుడిచిపెట్టడమే లక్ష్యమంటున్న ప్రభుత్వం- పట్టణాల్లో 4.92 లక్షలు, పల్లెల్లో 1.83 లక్షల మేర ఏర్పాటైన ఆస్పత్రి పడకలు 130 కోట్లకు పైబడిన భారతీయుల వాస్తవిక అవసరాలకు ఏ మాత్రం సరిపోవని గుర్తెరగాలి. తమవంతుగా పేదరోగులకు తక్షణ వైద్యసేవలు సమకూర్చి, ఉచితంగా మందులు పంపిణీ చేయడంలో అసోం, కేరళ, రాజస్థాన్ వంటివి రాణిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే రెండు డజన్లకుపైగా వైద్యపరీక్షల్ని అందుబాటులోకి తెచ్చిన తమిళనాడు ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీకి ప్రత్యేక నియామక సంస్థను నెలకొల్పి కొత్త ఒరవడి దిద్దింది.

# భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో అసభ్య భావజాలం



ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న ఏ దేశం అయినా మాట్లాడే, భావాన్ని వ్యక్త పరిచే స్వాతంత్ర్యాన్ని ప్రజలకు ఇస్తుంది. అక్కడి ప్రజలు మాట్లాడలేక పోయినా, ప్రశ్నించకలేక పోయినా, సరైన మార్గంలో లేని ప్రభుత్వాన్ని విమర్శించకలేక పోయినా, తమ భావాలు వ్యక్త పరచలేకపోయినా అది బానిసత్వం కిందకే వస్తుంది. గతంలో ఎలాంటి స్వేచ్ఛా లేకుండా కొన్ని వర్గాల ప్రజలు అణచివేతకు గురయ్యారు. కొంతమంది నిరంకుశ పాలనలో బానిసలుగా బతికారు. రాజు యొక్క అభిప్రాయాలను, నిర్ణయాలను ప్రజలపై రుద్దే పాలన నుంచి విముక్తి పొంది, చట్టమే దేశాన్ని పాలించే స్థితికి చేరుకోవడం ఒక మంచి పరిణామం. దాని వల్ల అందరికీ ఒకే రకమైన చట్టం ఉండటమే కాకుండా సమానమైన హక్కులు లభిస్తాయి.

భారత రాజ్యాంగం మూడవ విభాగంలో పొందు పరచిన ఆర్టికల్ 19(1)(ఏ) వాక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ గురించి వివరిస్తుంది. ఇది ప్రాథమిక హక్కులలో ఒకటి అయిన స్వేచ్ఛా హక్కులో భాగం. దీని ద్వారా ప్రతీకార చర్యలకు భయపడకుండా ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే హక్కుని, తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కుని పొందారు. అయినప్పటికీ, కొన్ని చోట్ల అణచివేత ఇంకా కనిపిస్తూనే ఉంది. దానికి కారణం ఈ హక్కుల గురించిన సమాచారం ప్రజలలోకి వెళ్ళక పోవడం.




వాక్, భావ ప్రకటన స్వేచ్ఛని సరిగ్గా ఉపయోగించుకునేది మొదటగా పత్రికల వాళ్ళు, దృశ్య-శ్రవణ సమాచార మాధ్యమాల వాళ్ళు. రాజకీయ పార్టీల కోసం పని చేసే ఒకటో రెండో తప్ప దాదాపు అన్ని పత్రికలు స్వేచ్ఛకి లోబడే నడుచుకుంటాయి. ఇక దుర్వినియోగ పరిచే వాళ్ళలో మొదటి వారు రాజకీయ నాయకులు. ప్రతిపక్షంలో ఉన్న వాళ్ళు ఇతర పార్టీలను విమర్శించడానికి, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడానికి, ప్రశ్నించడానికి ఈ భావ ప్రకటనా స్వేచ్ఛను వాడుకుంటారు. ఒక పార్టీని గాని, ఒక వ్యక్తిని గాని, లేదా ప్రభుత్వాన్నిగాని విమర్శించినపుడు లేదా ప్రశ్నించినపుడు అది నైతికతకు అనుగుణంగా ఉండాలి. లేదు అంటే, చట్ట పరంగా అమలు అయ్యే శిక్షల నుంచి ఈ హక్కు కాపాడలేదు. ఇటీవలి కాలంలో విమర్శించడం, ప్రశ్నించడం అనే పేరుతో వ్యక్తిగత దూషణ చేయడం అలవాటు అయింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అయితే ఒకానొక సమయంలో అది తారా స్థాయికి వెళ్ళింది. జాతీయ స్థాయి సమాచార మధ్యమాల్లో దాని గురించి చర్చలు జరిగాయి అంటే అది ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి. అలాంటి భావజాలంతో ఉన్న వాళ్ళు ఎవరి నైతే దూషించాలి అనుకుంటారో వారి కుటుంబంలోని స్త్రీల గురించి, పిల్లల గురించి, వారి యొక్క వ్యక్తిగత జీవితం గురించి, ఎవరూ పలకడానికి కూడా ఇష్ట పడని పదాలతో అసభ్యంగా మాట్లాడుతారు. ఎవరైనా ఎదురిస్తే అది వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ అని వాదనకు దిగుతారు. అలా మాట్లాడిన వారే న్యాయస్థానం ముందు దోషిగా నిలబడి, శిక్ష పడి జైలుకి వెళ్లారు. స్థాయి బేధం లేకుండా అందరి పైనా అదే భాష వాడిన వారిపై చర్య తీసుకోవడానికి బదులు అది వాళ్ల స్వేచ్ఛా హక్కు అని సమర్థించడం వాళ్ళ వ్యక్తిత్వానికి నిదర్శనం. నైతికత తెలీని మూరు?లు మాట్లాడితే అంతగా పట్టించుకోనక్కర్లేదు కానీ, ప్రజలను పాలించే అధికారంలో ఉండి అలాంటి భాషను మాట్లాడినా, అలా మాట్లాడిన వారిని ప్రోత్సహించినా ప్రజలు దానిని ఖండించి తగిన బుద్ధి చెప్తారు. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య దేశం. ప్రజలను ఎదురించి అధికారాన్ని చేజిక్కించుకోవడం అసాధ్యం. ఇక్కడ ప్రభుత్వాన్ని పడగొట్టేది ప్రజలే, నిలబెట్టేది ప్రజలే. మతం ముసుగులో జరిగే తంతు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. వాళ్ళ మత సమావేశాలలో ఇతర మతాల గురించి దుర్భాషలాడి అది భావ ప్రకటనా స్వేచ్ఛ అనడం కొంతమంది విధిగా చేసే పని. దీని వల్ల ఇతర మతస్థుల మనోభావాలు దెబ్బతిని మత కలహాలు రేగుతాయి. అదే జరిగితే ఎంత నష్టం జరుగుతుందో చెప్పలేం. అయిదేళ్లు ఉండే అధికారం చూసుకుని హక్కులని దుర్వినియోగం చేస్తే తిరిగి మళ్ళీ అధికారం వస్తుందా అంటే లేదనే చెప్పాలి. ప్రజలను ఉత్తేజితం చేయగల స్థాయిలో ఉన్న ఎవరైనా సరే వారి బాష అదుపులో ఉంచుకోవాలి. కాదని ప్రజా సభల్లో, పాత్రికేయుల సమావేశాల్లో, పాఠశాలలో అక్కడ ఇక్కడ అని తేడా లేకుండా ఎక్కడైనా అదే అసభ్య భాష మాట్లాడితే యువతను, ఇతరులను ప్రోత్సహించినట్టు అవుతుంది. సామాజిక విలువలు నశించి సమాజం మళ్ళీ వెనక్కి పోవడానికి ఊతం ఇచ్చినట్టు అవుతుంది. అలాంటి వాటిని నిరోధించి, హక్కుల దుర్వినియోగం జరగకుండా ఉండటం కోసం ప్రతీ ప్రాథమిక హక్కుకి కొన్ని పరిమితులు పెట్టారు. వాక్ మరియు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అయినప్పటికీ అది సంపూర్ణమైనది కాదు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో శాంతి భద్రతలకు ఆఘాతం కలిగేలా కానీ, నైతికత లేని విమర్శలు చేయడం కానీ, పరువుకి నష్టం కలిగించడం కానీ, నేరాన్ని ప్రేరేపించేలా మాట్లాడటం కానీ, దేశానికి నష్టం చేకూర్చే విధంగా చేసినా, ప్రవర్తించినా న్యాయస్థానం విధించే శిక్ష నుంచి ఈ హక్కు రక్షించదు. ఎందుకంటే వీటన్నిటి నుంచి ఈ స్వేచ్ఛకి మినహాయింపు ఉంది. ఇతరులకు ఇబ్బంది కలగనంత వరకు, సమాజానికి హాని జరగనంత వరకూ ఎవరి స్వేచ్ఛని వాళ్ళు వాడుకోవచ్చు. అలా జరగాలి అంటే ప్రతీ ఒక్కరూ ముందు వారి ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకోవాలి. ఆ హక్కులను దుర్వినియోగ పరచకుండా వాటికి లోబడి నడుచుకోవాలి.

రామ్ సంకుల - రిసెర్చ్ అనలిస్ట్
అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సెల్: 9603939033

# ఈదుల్ ఫిత్ర్ సందేశం



సృష్టిలో ప్రతి ప్రాణికీ కొన్ని నియమాలుంటాయి. అంటే, దాని మనుగడకు, జీవికకు తప్పనిసరిగా అనుసరించాల్సిన కార్యాలు. సృష్టిలో భాగమైన మనిషికి మాత్రం సర్వప్రాణులకు మించిన ఒక ప్రత్యేకత ఉంది. అది చాలా విశిష్టమైనది. అనుగ్రహ పూర్వక మైనది. అంతూ దరి దొరకనిది. విశ్వంలోని అన్నిటికన్నా భిన్నమైనది. అన్నిజీవరాసులకు భౌతిక సహజాతం ఉంటుంది. కానీ మనిషికి మాత్రమే ఆధ్యాత్మిక సహజాతం సొంతం. తీర్చుకోలేని, మనసును నిత్యం వేధించే ఓ అంతుబట్టని ఆవేదన.. నిత్య జీవన మర్మాన్ని ఒడిసిపట్టాలనే తీవ్ర కోరిక.. జీవం గురించిన, గమ్యం గురించిన వెదుకులాటేదో మనిషిని వెంటాడుతుంటుంది. ఈ సంఘర్షణ, ఈ ఝంఝూటం ఏదో సాంకేతిక సమాధానాలతో సంతృప్తి చెందదు. సాంకేతికతకు, లౌకికతకు మించిన ఇంకేదో సమాధానం ఆత్మకు కావాలి. అలౌకిక, ఆదిభౌతిక ప్రశ్నలు వెంటాడుతున్న జీవికి ఏదీ సమాధానం? అలౌకిక జీవ రహస్య సామాజిక జీవన సంఘర్షణలో చిక్కుకొని ఉన్న దుఖానికి సాంత్వన చేకూరేదెలా? దానికొక శక్తి కావాలి. ఒక మార్గం కావాలి. ఒకమార్గదర్శి కావాలి. ఒక దేవుడుకావాలి. ధర్మం కావాలి. ఆదైవ దత్తమైన మార్గదర్శక తరంగాల్లోంచి పెల్లుబికి వచ్చేదే అలౌకికమైన ఆధ్యాత్మిక ఆనందం. మానవ వెదుకులాటకు సమాధానం. ఆవిధంగా నిత్య నూతనత్వాన్ని, మానసిక ఆనందాన్ని పొందడం కోసం, మనిషి మనిషి కలిసి, సామూహిక నైతికతను సమాజంలో పాదు గొల్పడానికి వ్రతాలు, నోములు, పండుగలు, పబ్బాలు ఒక రీచార్జ్ లా ఉపయోగ పడతాయి. కొద్దికాలంపాటు మనిషి తన శరీరంలో, దైనందిన జీవన క్రమంలో కొన్ని అనూహ్యమైన మార్పులను ఆహ్వానించి తద్వారా నూతనోత్తేజ ఆధ్యాత్మిక భావ తరంగాల్లో తేలిపోతాడు. పవిత్ర రమజాన్ పండుగను మనం ఆ దృష్టికోణం నుండి చూడాలి. నిజానికి పండుగలనేవి మన జీవన స్రవంతిలో భాగంగా ఉండి, సమైక్యతకు, సంస్కృతీ సంప్రదాయ వికాసాలకు దోహదం చేస్తున్నాయి. పండుగ ఏమత ధర్మానికి సంబంధించినదైనా – దాని వెనుక ఒక సందేశం, ఒక స్ఫూర్తి ఉంటుంది. మానవుల హితం కోరుతూ, మానవాళికి హితాన్ని బోధిస్తుంది పండుగ. ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ ) పర్వదినం సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ప్రాచీనకాలంనుండీ ప్రతి దేశంలో, ప్రతి



జాతిలో పండుగల సంప్రదాయం చెలామణిలో ఉంది. మానవులకు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని, వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని ఏదైనా మేలు జరిగినప్పుడు, ప్రయోజనం చేకూరినప్పుడు వారి అంతరంగాల్లోంచి ఆనందం తన్నుకువచ్చి బహిర్గతమవుతుంది. ఇది చాలా సహజమైన విషయం. అలాంటి మానవ సహజ భావోద్రేకాల ప్రత్యక్ష ప్రతిస్పందనల ప్రతిరూపాలనే పండుగలు ప్రతిబింబిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ ) పండుగ ఆకోవకు చెందినదే. ఈద్ అంటే పండుగ.. ఫిత్ర్ అంటే దానం.. వెరసి దానధర్మాల పండుగ అని అర్థం. అందుకే రమజాన్ నెలలో ముస్లిం సోదరులు దానధర్మాలు అధికంగా చెయ్యడానికి ప్రయత్నిస్తారు. సదఖా.. ఖైరాత్ .. జకాత్ .. ఫిత్రా తదితర పేర్లతో పేదసాదలకు ఎంతోకొంత సహాయం చెయ్యాలని తద్వారా దైవ ప్రసన్నత పొందాలని ప్రయత్నిస్తుటారు. ఇస్లాం ధర్మంలో దాతృత్వానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా రమజాన్ మాసంలో దానధర్మాలు చేసే వారికి, స్వీకరించే వారికి కూడా మంచి ప్రతిఫలం లభిస్తుందని నమ్మకం. దయకు, దాతృత్వానికి రమజాన్ ప్రతీక. ఎవరైతే రమజాన్ నెలలో దయతో ఉంటూ దానధర్మాలు చేస్తారో వారికి అల్లాహ్ ఆశీస్సులు ఉంటాయి. తమకు ఉన్నంతలోనే ఇతరులకు పంచేవారికి అల్లాహ్ అండదండలు లభిస్తాయి. వారు మరింత ఉన్నతంగా జీవించేలా ఆశీర్వదిస్తాడని ఇస్లాం చెబుతోంది. అలాగే రమజాన్ మాసంలో చేసే దాతృత్వ చర్యలకు, దానధర్మాలకు ఎక్కువ ప్రతిఫలం లభిస్తుంది. ఈ కాలంలో మనం ఏమిచ్చాము, దాని విలువెంత అన్న దానితో సంబంధం లేకుండా, ఎంత మంచి మనసుతో ఖర్చు చేశామన్నది ముఖ్యం. ఎందుకంటే దైవం మన సంకల్పాలనే చూస్తాడు తప్ప, బాహ్య ఆచరణలకు అంతగా ప్రాముఖ్యం ఉండదు.

నిజానికి రమజాన్ అన్నది సంవత్సరంలోని పన్నెండు నెలల్లో తొమ్మిదవ నెల పేరు. దీనికింతటి ప్రత్యేకత ప్రాప్తం కావడానికి కొన్ని కారణాలున్నాయి. సర్వ మానవాళికి మార్గదర్శక గ్రంధమైన పవిత్ర ఖురాన్ రమజాన్ మాసంలోనే అవతరించింది. మానవజాతికి వెలుగును, జ్ఞానకాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రమజాన్ మాసంలో అవతరించిన కారణంగా దీనికింతటి గౌరవం, ఘనత, పవిత్రత ప్రాప్తమయ్యాయి. మానవుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి అద్భుతంగా ఉపకరించే 'రోజా' (ఉపవాసవ్రతం) అనే గొప్ప ఆరాధనను కూడా దైవం ఈ నెలలోనే విధిగా చేశాడు. ఇది జనహృదయాల్లో భయభక్తులు జనింపజేసి, మానవీయ విలువలను పెంపొందిస్తుంది. పాపకార్యాలు, దుర్మార్గాల వైపుకు మనసు పోకుండా కాపాడుతుంది. ఉపవాసంవల్ల సహనశక్తి పెరుగుతుంది. జాలి, దయ, కరుణ, త్యాగం, పరోపకారం లాంటి మంచి గుణాలు అలవడతాయి. స్థితిపరులు ఉపవాసం పాటిస్తే, పేదసాదల ఆకలి బాధను అనుభవ పూర్వకంగా తెలుసుకోగలుగుతారు. ఇలా మరెన్నో మానవీయ, నైతిక సుగుణాలను మానవుల్లో పెంపొందింపజేసే ఏర్పాటు చేసిన విశ్వప్రభువుకు కృతజ్ఞతగా నెల రోజుల ఉపవాసాలను ముగించి షవ్వాల్ నెల మొదటి తేదీన ఈద్ జరుపుకుంటారు. ఈరోజు దైవం తన భక్తులకు నెలరోజుల సత్కార్యాలకు అనంతమైన ప్రతిఫలం ప్రసాదిస్తాడు.' ఈద్ ' దేవుని మన్నింపు లభించే మహత్తర శుభదినం. మనిషి ఎలాంటి స్థితిలోనైనా పశ్చాత్తాప హృదయంతో దైవం వైపుకు మరలితే అలాంటి వారిని దైవం తనకారుణ్య ఛాయలోకి తీసుకుంటాడు. ఆయన కరుణామయుడు, కృపాశీలుడు. ఈద్ తప్పులు, పొరపాట్లకు క్షమాపణ కోరుకునే రోజు. జరిగిన తప్పుల పట్ల సిగ్గుపడుతూ, ఇకముందు తప్పులు చేయమని, దైవమార్గంపై స్థిరంగా ఉంటామని సంకల్పం చెప్పుకునే రోజు. కనుక దేహంలో ప్రాణం ఉండగానే దైవం ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించుకొని సన్మార్గం వైపుకు మరలాలి. ఒక విషయం సత్యమని తెలిసినా దానికనుగుణంగా తమ జీవితాలను మలచుకోడానికి చాలామంది ముందుకు రారు. ఇదే మానవుల బలహీనత. దీన్ని అధిగమించడంలోనే విజ్ఞత, వివేకం దాగి ఉన్నాయి. పుట్టిన ప్రతి మనీషీ గిట్టక తప్పదన్న విషయం ఎంత సత్యమో, ఈ అశాశ్విత దేహం నుండి ఆత్మ ఎప్పుడు వీడిపోతుందో ఎవరికీ తెలియదన్నదికూడా అంతే సత్యం. అందుకే ఈ ఆత్మజ్యోతి ఆరిపోకముందే జాగృతమై దైవం వైపుకు మరలాలి. జరిగిపోయిన తప్పుల్ని సవరించుకొని రుజుమార్గం పైకిరావాలి. మనం తెలిసీ తెలియక చేసిన పాపాలను క్షమించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడు. ఈనెల్లాళ్ళూ ఎంతటి నియమ నిష్ఠలతో గడిపారో ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని ప్రతిన బూనాలి. ఈద్ పర్వదినం సందర్భంగా ఇలాంటి దృఢ సంకల్పం చెప్పుకుంటే అది నిజమైన పండుగ రోజు అవుతుంది. జీవితాల్లో ఆనదోత్సాహాలు వెల్లివిరిసే శుభదినం అవుతుంది. ఒకవేళ ఈవిషయాలపట్ల శ్రద్ధ వహించకపోతే ఈద్ సౌభాగ్యానికి దూరమయ్యే ప్రమాదం కూడా ఉంది. కనుక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దైవానికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పవిత్ర జీవితం గడిపే ప్రయత్నం చెయ్యాలి. ఈవిధంగా నెల్లాళ్ళ పాటు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ, రమజాన్ శుభాలతో పునీతమయ్యే మహాభాగ్యాన్ని కలిగించినందుకు ఈద్ రోజున దైవానికి కృతజ్ఞతా స్తోత్రాలు చెల్లించుకుంటారు. పండుగ రోజు వేకువ ఝామునే నిద్రలేచి స్నాన పానాదులు ముగించుకొని ప్రాతః కాల ఫజర్ నమాజు చేస్తారు. ఉన్నంతలోనే మంచి దుస్తులు ధరించి, అత్తరు లాంటి సువాసన వినియోగిస్తారు. ఈద్ గాలో సమావేశమై సామూహికంగా దైవానికి కృతజ్ఞతా స్తోత్రాలు చెల్లిస్తూ ఈద్ నమాజ్ చేస్తారు. తమ అపరాధాలను మన్నించమని, సన్మార్గాన నడపమని దుఆ (వేడుకోలు) చేస్తారు. సమస్త మానవాళి సుఖసంతోషాలను కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు ఆచరిస్తారు. వ్యాధుల బారినుండి, అప్పుల బారినుండి, శతృవు బారినుండి, దుష్టపాలకుల బారినుండి, కరువుకాటకాల నుండి, దారిద్ర్యం నుండి తమను, తమదేశాన్ని, యావత్ భూప్రపంచాన్ని రక్షించమని, విశ్వ మానవాళినంతటినీ కాపాడమని కడు దీనంగా విశ్వప్రభువును వేడుకుంటారు. స్నేహితులు, బంధువులు, ఇరుగుపొరుగు, పరిచితులు, అపరిచితులందరితో సంతోషాన్ని పంచుకుంటారు.'ఈద్ ముబారక్ 'అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఈవిధంగా ఈదుల్ ఫిత్ర్ పండుగ సమాజంలో ఒక చక్కని సుహృద్భావపూర్వకమైన, ప్రేమపూరితమైన, సామరస్య కుసుమాలను వికసింపజేస్తుంది. మానవీయ విలువల పరిమళాన్ని వెదజల్లుతుంది. మానవులను ఉత్తములుగా, ఉన్నత మానవీయ గుణసంపన్నులుగా, మానవతా మూర్తులుగా తీర్చిదిద్దుతుంది. కనుక పండుగ పరమార్థాన్ని అవగాహన చేసుకుంటే రమజాన్ ఆరాధనల ఆశయం నెరవేరుతుంది. భావిజీవితాలు సుఖసంతోషాలతో గడిచిపోతాయి. సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయి. ఒక చక్కని సుందర సమాజం ఆవిష్కృతమవుతుంది. పండుగ పంచిన మంచి మానవ జీవితాల్లో చివరిశ్వాస వరకూ గుబాళించాలని మనసారా కోరుకుందాం.

మహమ్మద్ ఉస్మాన్ ఖాన్,సీనియర్ జర్నలిస్టు




## కొత్తదనాన్ని ఆహ్వానిద్దాం



వసంత ఋతువు ఆగమనం, లేత మామిడి చిగుళ్ళు, మధురమైన కోయిల గానం... ఇవన్నీ ఉగాది పర్వదినానికి ప్రకృతి సహజమైన అలంకారాలు. ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలు, బంధు మిత్ర సమాగమం లాంటివన్నీ సన్మార్గంలో నడవడానికి ఏర్పరచుకున్న సంప్రదాయాలు. వీటన్నిటి సంగమమైన ఉగాది ఒక ఆహ్లాదకరమైన పర్వదినం. మంచి పనులను మొదలుపెట్టడానికి ఈ రోజు ఎంతో శ్రేష్టమైనది. మన ఆధ్యాత్మిక ప్రయాణంలో ఉగాది పండుగ విశిష్టత గురించి శ్రీమాతాజీ నిర్మలాదేవి చేసిన ప్రవచనాలను గుర్తు చేసుకుందాం.ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి... ఉగాది. చైత్ర నవరాత్రులు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతాయి. అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన ఈ నవరాత్రులలో అమ్మవారిని తొమ్మిది రూపాలలో పూజిస్తే... ఆమె అనంతమైన కృపకు పాత్రులం కాగలం. ఎన్నో గొప్ప విషయాలకు ఇదే తొలి రోజు అని మన పూర్వీకులు పేర్కొన్నారు.. ఆదిశక్తి సృష్టి రచనను ఈ రోజే మొదలుపెట్టిందనీ, గణేశుణ్ణి ఆమె సృష్టించినది ఈ రోజేననీ, కాలం ఈ రోజే ప్రారంభమయిందనీ పలు గ్రంథాలు చెబుతున్నాయి. ఉగాది రోజును ధ్యానం, పూజ, ప్రార్థనలతో ప్రారంభించాలని సూచించారు. ఆధ్యాత్మిక జీవనంలో కొత్త అధ్యాయాలను, ప్రారంభించడానికి ఇది ఎంతో అనువైన రోజు. అలాగే మన జీవితం పట్ల గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకొని, వాటిని అనుకూలపరచుకోవడం ద్వారా ఉన్నతి పొందడం ఎలాగనేది అర్థం చేసుకోవడం ప్రధానం."జ్యోతిష శాస్త్రం ప్రకారం... నవగ్రహాల వల్ల మన సూక్ష్మ శరీరంలో ఉండే వివిధ శక్తి కేంద్రాలు ప్రభావితమవుతాయి. మూలాధార చక్రాన్ని కుజుడు లేదా మంగళుడు, స్వాధిష్ఠాన చక్రాన్ని బుధుడు, మణిపూర చక్రాన్ని గురువు, అనాహత చక్రాన్ని శుక్రుడు, విశుద్ధ చక్రాన్ని శని, ఆజ్ఞా చక్రాన్ని సూర్యుడు, సహస్రార చక్రాన్ని చంద్రుడు, రాహు కేతువులు ప్రభావితం చేస్తారు. సహజ యోగ ధ్యానం ద్వారా ఆ చక్రాలను లేదా శక్తి కేంద్రాలను శుద్ధి చేసుకున్నప్పుడు... సంబంధిత గ్రహాల దుష్ప్రభావం మన జాతకంలో ఉంటే తొలగిపోతుంది. అలాగే శక్తి కేంద్రాల మీద జాతి రత్నాల ప్రభావం కూడా ఉంటుంది.మూలాధార చక్రంపై పగడం, స్వాధిష్ఠాన చక్రంపై కనక పుష్యరాగం, మణిపూర చక్రంపై పచ్చ, అనాహత చక్రంపై కెంపు, విశుద్ధ చక్రంపై నీలం, ఆజ్ఞా చక్రంపై వజ్రం, సహస్రార చక్రంపై ముత్యం ప్రభావాన్ని చూపుతాయి. ఆ రత్నాలను ఉపయోగించడం ద్వారా ఆయా చక్రాలను శుద్ధి చేసుకోవచ్చని, అవి శుద్ధి అయినప్పుడు... ఆ గ్రహాల శుభ దృష్టి మానవులకు లభిస్తుంది"

## వేసవిలో చెమటకు చెదరకుండా



**మేకప్**

వేడి, ఉక్కపోతలకు మేకప్ చెదిరిపోవడం సహజం. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఎన్నిసార్లు టిష్యూతో అద్దుకున్నా ఎంతో కొంత మేకప్ అటూ ఇటూ చెదిరిపోతూనే ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే...

ముఖం శుభ్రంగా ఉంచుకోవాలి

ముఖాన్ని సబ్బుతో శుభ్రపరుచుకున్న తర్వాత టవల్‌తో రుద్దకుండా, సున్నితంగా అద్దుకోవాలి. తర్వాత తేలికపాటి మాయిశ్చరైజింగ్ జెల్ లేదా లోషన్‌ను పూసుకోవాలి. ఆ తర్వాత అదనపు చర్మ నూనెలు, మాయిశ్చరైజర్‌ను బ్లాటింగ్ పేపర్ అద్దుకుని తొలగించాలి.

ప్రైమర్ వాడుకోవాలి..మేక్‌పకు ముఖాన్ని సిద్ధం చేసుకునేటప్పుడు మొదట ప్రైమర్ అప్లై చేయాలి. ఫేస్, ఐ ప్రైమర్‌లను వాడుకోవడం వల్ల చర్మం నునుపుగా మారి, ఫౌండేషన్ పూతకు తగ్గట్టు తయారవుతుంది.

**ఫౌండేషన్ పలుచగా**

వేసవి వేడి వాతావరణంలో ఫౌండేషన్ భారీగా వేసుకుంటే అది ముద్దలుగా మారే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మాయిశ్చరైజర్, ప్రైమర్ పలుచగా పూసుకున్న తర్వాత ఫౌండేషన్ కూడా వీలైనంత పలుచగా అప్లై చేసుకోవాలి.

సెట్టింగ్ స్ప్రే..సెట్టింగ్ స్ప్రేతో వేసుకున్న మేకప్ ముఖం మీద నిలిచి ఉంటుంది. మేకప్ పూర్తయిన తర్వాత సెట్టింగ్ స్ప్రే వాడుకుని, అది ముఖం మీదే ఆరిపోయేలా చూసుకోవాలి.

# లోకాః సమస్తాః సుఖినో భవన్తు !


జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది'. శిశిర ఋతువులో రాలిన ఆకులులా మనలో ఉన్న కామ, క్రోధాలని విడిచిపెట్టి వసంతం ' లో మనలో మానవత్వం ఇంకా మిగిలే ఉందని , దేహీ ! అన్నవారికి పిడికెడు అన్నం పెట్టాలని, దాహంతో ఉన్నవాళ్ళకి గుక్కెడు నీరు ఇవ్వాలని, ఆకలితో ఉన్న పసిపిల్లలకు అక్కున చేర్చుకోవాలని, కులమతాలకు, అతీతంగా సాటి మనిషిని ఆదుకోవాలని మన తరువాత తరంవారికి జ్ఞానాన్ని చిగురింపజేయాలి. అలాగే మన జీవితాలలో కూడా నూతనాశయాలు అంకురించాలనే సందేశం ఇవ్వాల్సిన రోజిది. కొత్త ఆశలు, సంకల్పాలతో మొదలయ్యే రోజు. ఈ రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుక ఈ పండగ. ఈ పండుగను తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా భావిస్తారు. ఉగాది తెలుగు వార్షిక పంచాంగ ప్రకారం కొత్త సంవత్సరాన్ని సూచించే ప్రముఖ పండుగ.

**యుగానికి ఆది:**

ఉగాదిని యుగాది అని కూడా పిలుస్తారు. ఇది సంస్కృత పదాలు "యుగ" (యుగం), "ఆది" (ప్రారంభం) నుండి వచ్చింది. అంటే "కొత్త యుగం ప్రారంభం" అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల ద్వయ సంయుతం యుగం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది అని చెప్తారు. వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. తరువాత ఆయన రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలను సృష్టించాడు. కాబట్టి ఉగాది విశ్వ సృష్టికి మొదటి రోజు అని నమ్ముతారు. కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేసాడన్నది పెద్దల భావన. ఈ విధంగా, పురాణాలు ఉగాదిని కేవలం సంవత్సరాది పండుగగా కాకుండా, సృష్టి, కాలగణన, ధార్మికత, ప్రకృతి చక్రాలతో అత్యంత సన్నిహితంగా ఉన్న పవిత్ర దినంగా వర్ణిస్తున్నాయి. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్ర శుక్ల పాద్యమినాడు విశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. పురాణాలు ఈ రోజును కాలగణన ప్రారంభానికి సంకేతంగా పరిగణిస్తాయి. కృతయుగం ఈ రోజునే ప్రారంభమైందని నమ్మకం. రాముని పట్టాభిషేకం వసంత ఋతువులో జరిగిందని కొన్ని కథనాలు ఉన్నాయి. ఈ పట్టాభిషేకం కొత్త యుగం ప్రారంభానికి, ధర్మస్థాపనకు చిహ్నంగా పరిగణించబడుతుంది.

శాలివాహన చక్రవర్తి చైత్ర శుక్లపాద్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. 12వ శతాబ్దంలో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు భాస్కరాచార్యుడు ఉగాదిని నూతన సంవత్సర ప్రారంభంగా గుర్తించాడు. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు. ఈ రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది. ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు. ఈ ఆనందకరమైన సందర్భాన్ని ప్రియమైనవారితో ఆనందంగా కలిసి జరుపుకుంటారు. దాతృత్వానికి దానధర్మాలు చేస్తారు. ప్రత్యేక వంటకాలు తయారు చేస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు. హిందూ గ్రంథాల ప్రకారం, విష్ణువును "యుగదికృతం" (యుగాల సృష్టికర్త) అని కూడా పిలుస్తారు. ఉగాది రోజున విష్ణుపూజ చేయడం వలన సకల పాపాలు పోతాయని పురాణ ప్రతీతి. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు.





**షడ్రుచుల సమ్మేళనం:**

"ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. అవి తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. ఉగాది పచ్చడి అనేది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సంప్రదాయంలో తయారు చేసే ఒక ప్రత్యేకమైన వంటకం. ఇది కేవలం ఆహార పదార్థం మాత్రమే కాదు, జీవితంలోని వివిధ రుచులను, అనుభవాలను సూచించే ఒక సాంకేతిక వంటకంగా భావిస్తారు. ఈ పచ్చడిలో సాధారణంగా ఆరు రకాల రుచులు కలిసి ఉంటాయి, ఇవి జీవితంలోని సుఖ-దుఃఖాలను ప్రతిబింబిస్తాయి. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.

ఋతువుల రాణి వసంతం:

"వసంతం వచ్చింది, ప్రకృతి పచ్చదనంతో నవ్వుతోంది!" ఉగాదితో వసంత ఋతువు ప్రారంభమవుతుంది. ఈ ఋతువు ప్రకృతి పునరుజ్జీవనాన్ని, కొత్త ప్రారంభాలను సూచించే ఋతువు. వసంతకాలం ప్రకృతిలో అనేక అందమైన మార్పులను తెస్తుంది. ప్రకృతికి కొత్త జీవితాన్ని తెస్తుంది. వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉంటుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. ప్రకృతి అత్యంత మనోహరంగా, రంగురంగులతో ఉంటుంది. ఈ కాలం ప్రకృతికి ఒక నవ్యత్వాన్ని, తాజాదనాన్ని తెస్తుంది. ప్రకృతి అంతటా పచ్చదనంతో రంగురంగుల పూలతో వికసిస్తాయి. ఇది ప్రకృతికి అందమైన రూపాన్ని ఇస్తుంది. మందార, బంగారు పువ్వు, జాజి, చంపకం, నారింజ పూలు వంటి పువ్వులు వికసిస్తాయి. పచ్చని పొదల మధ్య నుండి వెలువడే రంగురంగుల పుష్పాలు కళ్లకు విందు చేస్తాయి. ప్రకృతి సౌందర్యంగా ఉంటుంది. చెట్లు చిగురించడం, పూలు పూయడం, పరిసరాలు పచ్చగా మారడం ఈ ఋతువు యొక్క ప్రత్యేకత. కొన్నిసార్లు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురుస్తాయి. మామిడి చిగుళ్ళు, కోకిలల కూతలు వసంత ఋతువును మరింత ఆహ్లాదకరంగా చేస్తాయి. పక్షులు పాటలు పాడటం, గూళ్ళు కట్టుకోవడం, తేనెటీగలు, సీతాకోకచిలుకలు పువ్వుల పుప్పొడిని సేకరిస్థాయి. ఈ ఋతువును ' ఋతువుల రాణి ' గా పరిగణిస్తారు. వసంత ఋతువు ప్రకృతి, మానవ జీవితంలోని సృజనాత్మకత, ఆరోగ్యం, సంస్కృతికి సంబంధించిన అనేక అంశాలను కలిగి ఉంది. ఇది కొత్త ఆశలు, సంకల్పాలతో కూడిన ఋతువు. ప్రకృతికి, మానవునికి విడదీయరాని సంబంధం ఉంది. మానవుల మనుగడకు కావలసిన ప్రతిదీ ప్రకృతి నుంచే లభిస్తుంది. ఆహారం, నీరు, గాలి, నివాసం, ఇలా చెప్పుకుంటూ పోతే మన అవసరాలన్నీ ప్రకృతి నుంచే తీరుతాయి. ప్రకృతి మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సాహిత్యంపై ప్రభావం చూపుతుంది. పండుగలు, ఆచారాలు, కళారూపాలు ప్రకృతితో ముడిపడి ఉంటాయి. ప్రకృతి ఒడిలో ఉండటం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అడవులు, పచ్చదనం ఒత్తిడిని తగ్గిస్తాయి, ఆనందాన్ని పెంచుతాయి. వ్యవసాయం, పర్యాటకం, పరిశ్రమలు వంటి ఆర్థిక కార్యకలాపాలకు ప్రకృతి ముడిసరుకును అందిస్తుంది. ప్రకృతిలో సమతుల్యత దెబ్బతింటే మానవుల మనుగడ ప్రమాదంలో పడుతుంది. పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు వంటివి మానవులకే కాకుండా అన్ని జీవులకు హాని చేస్తాయి. అందుకే ప్రకృతిని సంరక్షించడం మన బాధ్యత. ప్రకృతిని గౌరవిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతూ, సహజీవనం సాగించడం అవసరం.

**పెద్దలు సందేశం ఇవ్వాలి:**

ఈ సందర్భంగా ప్రస్తుత యువతకు పెద్దలు సందేశం ఇవ్వాలి. మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను గౌరవిస్తూ ఆధునిక సవాళ్లు, జీవితంలో సమతుల్యతను కాపాడుకోవడంపై దృష్టి పెట్టమనాలి. తమ అనుభవాల నుండి నేర్చుకున్న సత్యాలు, సంస్కృతి, కుటుంబ బంధాలు, నైతికతల ప్రాముఖ్యతను యువతకు గుర్తు చేయాలి. ' శ్రమే జయం ' అని "ముందుకు సాగుతున్నప్పుడు మీ మూలాలను మర్చిపోకండి" అని చెప్పితీరాలి. ఇంకా యువత స్వార్థం లేకుండా సమాజంలో సానుకూల మార్పుకు కృషి చేయాలని తెలపాలి. "విఫలమే విజయానికి మెట్టు" అనే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి అడ్డంకిని అభివృద్ధికి అవకాశంగా చూడాలని సలహా ఇవ్వాలి. యువతకు "మీరు భవిష్యత్తు, కానీ మీ చర్యలు శాశ్వత ప్రభావాన్ని కలిగిస్తాయి. జ్ఞానంతో, దయతో, ధైర్యంతో ముందుకు సాగండి." అని చెప్పాలి.

**యువతరం బాధ్యత:**

కుటుంబ బంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్దలన అనుభవాలను గౌరవించాలి. విద్యను ఎప్పటికీ విస్మరించగూడదు. నిరంతరం జ్ఞానాన్ని సంపాదించడానికి ప్రయత్నించాలి. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. పట్టుదలతో లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాలి. వైఫల్యాలకు భయపడకూడదు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి. పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలి. ఇతరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఈ ఉగాది నాడు మనమందరం ఆనందంగా ఉందాం. లోకాః సమస్తాః సుఖినో భవన్తు !


**ఉగాది సందర్భంగా....**
**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**


# బాల్కనీ... డెకరేట్ చేసుకోండిలా...





నగరజీవులు ఇంట్లో కాసేపు సేదతీరాలంటే బాల్కనీయే దిక్కు. సాయంకాలం కాఫీ సిప్ చేసేందుకు అది కరెక్ట్ ప్లేస్. రాత్రుళ్లు ప్రశాంతంగా ఒక పుస్తకాన్ని చదువుకోవాలంటే దీనికంటే మంచి ప్రదేశం దొరకదు. మరి అలాంటి బాల్కనీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవాలంటే ప్లానింగ్ ఉండాలి. బాల్కనీ అలంకరణలో నిపుణులు సూచిస్తున్న సలహాలు ఇవి..

పూలకుండీలు, మొక్కలు: బాల్కనీ ఆకర్షణీయంగా కనిపించాలన్నా, కాసేపు సేదతీరేందుకు కూర్చోవాలని అనిపించాలన్నా పూలకుండీలు, మొక్కలతో అలంకరించుకోవాలి. మీ అభిరుచికి తగినవిధంగా పూల మొక్కలను, తీగ మొక్కలను ఎంచుకోవచ్చు. అయితే వాటి అమరిక నీట్‌గా ఉండాలి. బాల్కనీలో ఉన్న కొద్దిపాటి స్థలాన్ని ఆక్రమించేదిగా ఉండకూడదు. స్థలం తక్కువగా ఉంటే కుండీలు వేలాడదీసుకోవచ్చు. షెల్ఫ్‌లు ఏర్పాటు చేసుకుని వాటిలో పూల కుండీలు అమర్చుకోవచ్చు. విస్తీర్ణాన్ని బట్టి స్టాండ్‌ను పెట్టుకోవచ్చు. రాత్రివేళ బాల్కనీ లుక్ ట్రెండీగా కనిపించాలంటే హ్యాంగింగ్ లైట్స్, ఫైరీ లైట్స్ అమర్చుకోవాలి. అయితే ఎక్కువ వెలుతురు ఉండకూడదు. డిమ్ లైటింగ్ ఉండాలి. అలా అమర్చుకుంటే రాత్రుళ్లు కాసేపు సేదతీరడానికి ఇంతకన్నా మంచి ప్రదేశం దొరకదు.

స్థలాన్ని బట్టి: బాల్కనీ విస్తీర్ణం పెద్దగా ఉంటే పర్వాలేదు. కానీ చిన్నగా ఉంటేనే సీటింగ్ ఏర్పాటుకు కాస్త ఇబ్బంది ఉంటుంది. అలాంటప్పుడు ఫోల్డబుల్ కుర్చీలు, టేబుళ్లను సెట్ చేసుకోవాలి. అనవసరమైన వస్తువులకు బాల్కనీలో చోటు ఇవ్వొద్దు. స్థలం ఎక్కువగా ఉంటే సోఫా ఏర్పాటు చేసుకుని రంగురంగుల దిండ్లు పెట్టుకుంటే రిలాక్స్ కావడానికి పర్‌ఫెక్ట్ ప్లేస్‌గా మారుతుంది. చిన్నక్యాబినెట్ పెట్టుకుంటే స్టోరేజ్ ప్లేస్‌గా ఉపయోగపడుతుంది. అదే సమయంలో కూర్చోవడానికి పనికొస్తుంది.

ఆర్ట్ వర్క్, ఫ్రేమ్స్: బాల్కనీ గోడలకు ఆర్ట్ వర్క్‌ని, ఫ్రేమ్స్‌ని వేలాడదీయడం ద్వారా ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దుకోవచ్చు. ఆర్ట్ వర్క్ అందుబాటులో లేకపోతే మొజాయిక్ మిర్రర్స్‌ని పెట్టుకోవచ్చు. బాల్కనీ ఫ్లోరింగ్ మార్చుకోవడం ద్వారా న్యూ లుక్‌ను తీసుకురావచ్చు. గ్రాస్ మ్యాట్ ఏర్పాటు చేస్తే గ్రీనరీ లుక్ వస్తుంది. బాల్కనీ ప్రకృతికి దగ్గరగా ఉన్న అనుభూతిని అందించేలా ఉంటే బాగుంటుంది. లివింగ్‌రూమ్‌లో కన్నా బాల్కనీలో ఎక్కువ సమయం గడపటానికి ఇష్టపడే వారైతే ఒక కాఫీ టేబుల్, కొన్ని కుషన్లు, క్యాండిల్స్‌లు లాంటివి ఏర్పాటు చేసుకోవాలి. ఈ అలంకరణ వైబ్స్‌ని క్రియేట్ చేస్తుంది.

బాల్కనీలో ఏర్పాటు చేసుకునే ఫర్నిచర్ వెదర్‌ప్రూఫ్ అయితే బాగుంటుంది. ఆకాశహర్మ్యాల్లో నివసిస్తున్నట్లయితే బాల్కనీలో నుంచి సిటీ వ్యూ చక్కగా ఉంటుంది. ఇలాంటి వారు బాల్కనీలో గ్లాస్ రెయిలింగ్ ఏర్పాటు చేసుకోవాలి. ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకుంటే ఫ్యాన్, ఫోకస్ లైట్లు అమర్చుకోవచ్చు. వుడెన్ డిజైన్ ఎంచుకుంటే కాంటెంపరరీ లుక్ వస్తుంది. అభిరుచిని బట్టి వాల్ పెయింటింగ్స్‌ను వేసుకోవచ్చు. వేలాడే ఊయలను అమర్చుకున్నా సింప్లీ సూపర్బ్‌గా ఉంటుంది. స్థలం, అవసరాలను బట్టి ప్లానింగ్‌తో డెకరేట్ చేసుకుంటే సేదతీరడానికి పర్‌ఫెక్ట్ ప్లేస్‌గా ఉంటుంది.

# చర్మం పదిలం



చలికాలంలో ఎదురయ్యే ప్రధాన సమస్య చర్మం పొడిబారడం. చలిగాలుల వల్ల చర్మం తేమను కోల్పోయి పగిలిపోతుంది. కోల్డ్ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసినప్పటికీ ప్రయోజనం ఉండదు. అలా కాకుండా చర్మ సంరక్షణ కోసం శీతాకాలంలో పాటించాల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం!

సాధారణంగా చలికాలంలో నీళ్లు తక్కువగా తాగుతాం. దీని వల్ల శరీరానికి కావాల్సిన తేమ అందదు. పైగా చలిగాలులు చర్మం మీదున్న తేమను పీల్చుకొని నిస్తేజంగా మారుస్తాయి. రోజుకు కనీసం రెండు లీటర్ల నీటిని త్రాగడం వల్ల చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది.

చలికాలంలో అందరూ వేడివేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల కూడా చర్మం పొడిబారుతుంది. అలా కాకుండా గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది.

శీతాకాలంలో ముఖం శుభ్రం చేసుకోవడానికి స్ట్రాంగ్ క్లెన్సర్స్‌ను, బాగా నురగ వచ్చేవాటిని ఉపయోగించకూడదు. ఇవి చర్మంపై సహజసిద్ధమైన నూనె ఉత్పత్తి కాకుండా చేస్తాయి. ఎస్ఎల్ఎస్, ఆల్కహాల్ లేని తేలికపాటి క్లెన్సర్స్‌ను మాత్రమే వాడాలి. సబ్బు వాడకాన్ని తగ్గించాలి.

చర్మం పొడిబారినపుడు ముందుగా టోనర్ ఆ తరవాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. టోనర్ రాయడం వల్ల చర్మానికి కావాల్సిన తేమ అంది మాయిశ్చరైజర్ ఎక్కువసేపు నిలిచేలా చేస్తుంది. కొబ్బరి నూనె, ఆముదం, ఆలివ్ నూనెలు సహజ మాయిశ్చరైజర్లు.

ముఖానికి హైఅలూరోనిక్ యాసిడ్ లేదా పెప్టైడ్ సీరమ్ అప్లయ్ చేసినా మంచి ఫలితముంటుంది. బయటికి వెళ్లేటపుడు సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. ఇది చర్మం తేమగా మృదువుగా ఉండేలా చేస్తుంది.

## ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త పన్ను రేట్లు తెలుసుకోండి..మనీ సేవ్ చేసుకోండి..




**న్యూఢిల్లీ-నవభూమి:**ఇండియాలో ఏప్రిల్ 1, 2025 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలు కానుంది. ఇదే సమయంలో పలు ఆర్థిక నియామాల్లో మార్పులు రాబోతున్నాయి. ఈ మార్పులు భారతదేశంలోని ఉద్యోగులు, వ్యాపారులు సహా అనేక మందిపై ప్రభావం చూపించనున్నాయి. అయితే ఈసారి ఎలాంటి మార్పులు రానున్నాయి. జీఎస్టీ రేట్లలో మార్పులు ఎలా ఉన్నాయనే ఇతర విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**1. కొత్త ఆదాయపు పన్ను స్లాబ్స్ అమలు**

2025 ఏప్రిల్ 1 నుంచి దేశంలో కొత్త ఆదాయపు పన్ను స్లాబ్స్ అమల్లోకి రాబోతున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025 సంవత్సరానికి బడ్జెట్ ప్రసంగంలో ఈ మార్పులను ప్రకటించారు. ఈ కొత్త పన్ను విధానం ప్రకారం, ఏడాదికి 12 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే, జీతం పొందే వ్యక్తులకు రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ ఇవ్వబడుతుంది. దీని ద్వారా, 12,75,000 రూపాయల వరకు జీతం పొందే వ్యక్తులు కూడా పన్ను చెల్లించకుండా ఉంటారు.




## ఏటీఎం చార్జీల మోత.. మే 1 నుంచి లిమిట్ దాటితే వాత



**ముంబై- నవభూమి:** నగదు అవసరం ఉన్నప్పుడల్లా కనిపించిన ఏటీఎంల్లోకి వెళ్లి కార్డులను ఎడాపెడా వాడేస్తున్నారా?.. అయితే ఇక మీదట జాగ్రత్తగా ఉండకపోతే మరింతగా నష్టపోవాల్సి వస్తుంది. అవును.. ఏటీఎం చార్జీలను పెంచుకొనేందుకు బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) శుక్రవారం అనుమతి ఇచ్చింది మరి. ప్రతి నెలా ఉచిత నగదు ఉపసంహరణలకున్న పరిమితి దాటితే ఒక్కో నగదు ఉపసంహరణకు రూ.23 చార్జీ పడనున్నది. మే 1 నుంచి ఈ కొత్త చార్జీలు అమల్లోకి రానున్నాయి. ఇప్పుడు ఈ చార్జీ రూ.21గా ఉన్నది. కానీ దీనికి అదనంగా మరో రూ.2 పెంచుకోవచ్చని బ్యాంకులకు ఆర్బీఐ ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.బ్యాంక్ ఖాతాదారులు ప్రతి నెలా తమకు ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంల్లో ఐదుసార్లు ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలను ఉచితంగానే జరుపుకోవచ్చు. అలాగే ఇతర బ్యాంక్ ఏటీఎంల్లో మూడుసార్లు (హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో) ఈ లావాదేవీలను ఉచితంగా చేసుకోవచ్చు. నాన్ మెట్రో నగరాల్లోనైతే ఐదుసార్లు ఫ్రీ. అయితే ఈ పరిమితులు దాటితే రూ.21 చార్జీ వేస్తున్నారు.

**రంజాన్ రోజూ బ్యాంకులకు పనిదినమే**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ముగిసే రోజు కావడంతో రంజాన్ పర్వదినమైనప్పటికీ మార్చి 31 (సోమవారం)న బ్యాంకులు యథాతథంగానే పనిచేయనున్నాయి. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు ఆర్బీఐ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. సాధారణంగా రంజాన్ పండుగకు బ్యాంకులకు సెలవు. అయితే ఆర్థిక సంవత్సరానికి చివరి రోజు కావడంతో ఆదాయ పన్ను (ఐటీ), వస్తు, సేవల పన్ను (జీఎస్టీ), ఇతర ప్రభుత్వ-ప్రైవేట్ లావాదేవీలు, చెల్లింపులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా బ్యాంకులు పనిచేయబోతున్నాయి.నిజానికి శని, ఆది, సోమవారాల్లో దేశవ్యాప్తంగా అన్ని ఐటీ ఆఫీసులు, సీజీఎస్టీ కార్యాలయాలు పనిచేయనున్నట్టు ఆయా శాఖలు ప్రకటించాయి. ఇక సోమవారం చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్) కింద స్పెషల్ క్లియరింగ్ ఆపరేషన్స్‌నూ బ్యాంకులు నిర్వహించాలని ఆర్బీఐ ఆదేశించింది. ప్రజెంటేషన్ టైం సాయంత్రం 5 గంటల నుంచి 5:30 గంటలదాకా, రిటర్న్ టైం సెషన్ రాత్రి 7 గంటల నుంచి 7:30 గంటల వరకు ఉంటుంది.

## తులం రూ.92,150.. చారిత్రక గరిష్ఠ స్థాయికి బంగారం ధర

### రూ.1,100 పెరిగిన తులం విలువ



**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం ధరలు భగభగమండుతున్నాయి. ఇప్పటికే సామాన్యుడికి అందని స్థాయికి చేరుకున్న పుత్తడి విలువ మరో చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధర రూ.92 వేల మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొనడంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై సుంకాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఆందోళనను పెంచింది. ఫలితంగా తమ పెట్టుబడులను ఈక్విటీ మార్కెట్ల నుంచి సురక్షితమైన బంగారం వైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకాయి. ఇదే క్రమంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర శుక్రవారం ఒకేరోజు రూ.1,100 ఎగబాకి రూ.92,150 పలికింది.

ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గురువారం ఈ ధర రూ.91,050గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.1,100 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.91,700కి చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లోనూ గోల్డ్ ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.1,140 ఎగబాకి రూ.90,980కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.1,050 అధికమై రూ.83,400 పలికింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బంగారం ధర రూ.23,730 లేదా 35 శాతం ఎగబాకింది. గతేడాది ఏప్రిల్ 1న తులం ధర రూ.68,420గా ఉన్నది.

**పుత్తడి బాటలోనే వెండి**

వెండి ధరలు భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.1,300 అందుకొని రూ. 1,03,000కి చేరుకున్నది. అంతర్జాతీయ దేశాల మధ్య వాణిజ్య యుద్ధ భయాలు నెలకొనడం, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన చిక్కులు ఎదురుకావడం బంగారం ధరలు రివ్వున ఎగరడానికి ప్రధాన కారణాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ తెలిపారు.

## పుష్కలంగా భారత ఆర్థిక నిల్వలు



**న్యూఢిల్లీ-నవభూమి:**వరుసగా మూడో వారం ఇండియా ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్స్ పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి శుక్రవారం రిలీజ్ చేసే రిపోర్ట్ లో భాగంగా తాజా డేటా ప్రకారం, 2025 మార్చి 21తో ముగిసిన వారానికి నిల్వలు 4.529 బిలియన్లు పెరిగి, 658.8 బిలియన్లకు (రూ.560,530,000 కోట్లు) చేరుకున్నాయి. అంతకు ముందు వారం 305 మిలియన్ల స్వల్ప పెరుగుదల నమోదైందన సంగతి తెలిసిందే. అప్పుడు నిల్వలు 654.271 బిలియన్లుగా ఉన్నాయి.భారత స్టాక్ మార్కెట్లు దాదాపు రెండు వారాలుగా పెరుగుతూ ఉండటం కరెన్సీ విలువల్లో మార్పులకు కారణమైంది. ఫారెక్స్ మార్కెట్లో భారత రూపాయిని స్థిరీకరించడానికి ఆర్‌బీఐ చేసిన ప్రయత్నాల కారణంగా కూడా ఈ స్థిరమైన పెరుగుదల వచ్చింది. నిల్వలు 2024 సెప్టెంబర్‌లో ఆల్ టైమ్ గరిష్ట స్థాయి %$%704.885 బిలియన్లకు చేరుకున్నాయి. కానీ అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ పెరుగుదల నమోదు కావడం శుభసూచికం.

## వైద్యం అస్తవ్యస్తం.. మోదీ సొంత రాష్ట్రంలో అన్ని సేవలూ అరకొరే




**గాంధీనగర్- నవభూమి:** దశాబ్దాలుగా బీజేపీ పాలిస్తున్నప్పటికీ గుజరాత్‌లో వైద్య రంగం అస్తవ్యస్తంగా ఉంది. 'అక్కడి దవాఖానల్లో వైద్యులు, నర్సులు సరిపడా లేరు. కనీసం రోగులకు అవసరమైన పడకలు కూడాలేవు. సమగ్రమైన ఆరోగ్య విధానం లేక, ఆరోగ్య రంగమంతా అనేక లోపాలతో నిండి ఉంది.'అని భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తీవ్రంగా వ్యాఖ్యానించింది. ముఖ్యంగా అత్యవసర విభాగాలైన ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, బ్లడ్ బ్యాంక్‌లలో కూడా సేవలు సరిగ్గా లేవంటూ పలు లోపాలను ఎత్తిచూపింది. ఆరోగ్య సేవల ప్రజారోగ్య మౌలిక సదుపాయాలపై కాగ్ తన నివేదికను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉంచింది.

**బోధనా సిబ్బందీ కొరతే..**

రాష్ట్రంలో 22 జిల్లాల్లో 25 శాతం డాక్టర్లు, 19 జిల్లాల్లో 25 శాతం కన్నా ఎక్కువ పారా మెడికల్ సిబ్బంది కొరత ఉన్నట్టు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం బడ్జెట్‌లో ఈ రంగానికి 5.4 శాతం నిధులు ఇచ్చారని, అయితే జాతీయ ఆరోగ్య విధానం సిఫార్సు మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి 8 శాతం నిధులు కేటాయించాలని కాగ్ సూచించింది. మానవ వనరుల నిర్వహణకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఎలాంటి విధానాన్ని రూపొందించ లేదని కాగ్ తప్పు బట్టింది.2016-22 మధ్య 9,983 మంది ఆరోగ్య సిబ్బందిని నియమించినప్పటికీ డాక్టర్లు, నర్సులు, పారా సిబ్బంది కొరత వరుసగా 23, 6, 25 శాతం ఉందని తెలిపింది. ప్రత్యేక డాక్టర్ పోస్టులు సబ్ డిస్ట్రిక్ దవాఖానలలో 51 శాతం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో 49 శాతం ఖాళీగా ఉన్నాయని పేర్కొంది. ఇక జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద 31 శాతం ప్రత్యేక డాక్టర్లు, 32 శాతం పారా మెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాలేజీలు/స్కూళ్లలో 76 శాతం బోధనా సిబ్బంది కొరత ఉందని కాగ్ తెలియజేసింది.

## ఎలన్ మస్క్‌ది అంతా మోసం?



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచంలోనే కుబేరుడిగా ఊరికే కాలేదు. ఆయన బిజినెస్ తెలివితేటలు అన్ని ఉన్నాయి కాబట్టే ఆ అగ్రస్థానంలో కూర్చున్నారు. ఇప్పటికీ కూడా అప్రతిహతంగా సాగుతున్నాడు. టెస్లా అధినేత ఎలన్ మస్క్ ట్రాక్ రికార్డ్ చూస్తే ఇది మనకు అర్థమవుతుంది. వ్యాపారం నుంచి రాజకీయం వరకూ ఆయన వాడని వ్యక్తులు లేరు.. ఉపయోగించుకోని మనిషి లేరంటాడు. సరైన విధంగా అడుగులు వేస్తూ అన్ని వ్యవస్థలు సరిగ్గా వాడుకుంటూ.. లూప్ హోల్స్ ను ఆయుధంగా మారుస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ఎలన్ మస్క్ తెలివితేటలపై కథలు కథలుగా చెబుతారు. యూట్యూబర్ అన్వేష్ కు మాస్ వార్నింగ్.. తాజాగా తను ఎంతో ముచ్చటపడి కొన్న ఎక్స్ సంస్థ ( ట్విట్టర్)ను అమ్మేశాడు. అదేంటి అన్ని బిలియన్లు పోసి కొని.. అందరూ పోస్టులను ఊడగొట్టించి.. భారీగా ఫీజులు పెట్టి మరీ ముక్కుపిండి వసూలు చేస్తున్న మస్క్ తన ఫేవరెట్ సోషల్ మీడియాను అమ్మడం ఏంటని అందరూ ముక్కున వేలేసుకున్నారు. మస్క్ ట్విట్టర్ ఎక్స్ ను అమ్మారని తెలియగానే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ మస్క్ మావ ఏకంగా టాక్సులు మాఫీ చేసుకోవడానికి పెద్ద స్కెచ్ వేశాడని తెలిసి అందరూ ముక్కున వేలేసుకుం టున్నారు. టాక్స్ లు ఎగ్గొట్టడానికి అమ్మకం,.. కొనడం అనే ట్రిక్ చేసి మోసం చేశాడని ఇప్పుడు వ్యాపారవర్గాల్లో జోరుగా గుసగుసలు వినిపి స్తున్నాయి. ఎలాగూ తను సపోర్టు చేసి గెలిపించిన డొనాల్డ్ ట్రంప్ ఉన్నాడు. అందుకే తెలివిగా ఈ వ్యాపార తెలివితేటలు వాడి టాక్సులు ఎగ్గొట్టే కొత్త ఎత్తుగడను మస్క్ మావ అమలు చేశారని కథలు కథలుగా చెప్పుకుం టున్నారు. అన్న ఆశ్చర్యానికి గురై.. తేరుకునే లోపు అసలు ట్విస్టును రివీల్ చేసి.. అతగాడి తెలివికి ఫిదా అయ్యేలా చేశాడు. ఎందుకంటే.. ఎక్స్ ను అమ్మింది బయటవారికి కాదు. తనకు చెందిన ఒక స్టార్టప్ కంపెనీకి అమ్మేశాడు. ఈ మేరకు తాను తీసుకున్న నిర్ణయాన్ని ఎక్స్ లో వెల్లడించాడు.33 బిలియన్ డాలర్లకు ఎక్స్ ను అమ్మివేసినట్లుగా ప్రకటించిన మస్క్.. దాన్ని కొనుగోలు చేసిన స్టార్టప్ సంస్థ విలువను తాజాగా రూ.80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్ ను తనకు చెందిన ఏఐ స్టార్టప్ సంస్థ 'ఎక్స్ ఏఐ' కు అమ్మినట్లుగా ప్రకటించారు. అధునాత ఏఐ సామర్థ్యాన్ని ఎక్స్ కు అనుసంధానం చేయటం ద్వారా ఉత్తమ ఫలితాల్ని రాబట్టవచ్చని తన తాజా పోస్టులో వెల్లడించారు. చాట్ జీపీటీకి పోటీగా గత ఏడాది ఎక్స్ ఏఐ సంస్థను మస్క్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఎక్స్ ఏఐ.. ఎక్స్ భవిష్యత్ లు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నట్లుగా చెప్పిన మస్క్.. డేటా మోడల్స్ ను అనుసంధానం చేయటం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాల్ని రాబట్టేందుకు ముందడుగు వేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ రెండు సంస్థలు ఒకటి కావటం ద్వారా కోట్లాది మంది ప్రజలకు అదిరే అనుభూతి అందుతుందని మస్క్ వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ టప్ నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్.. టెస్లా.. స్పేస్ ఎక్స్ సీఈవోగా కీలక బాధ్యతలు చేపడుతున్న సంగతి తెలిసిందే. చివరగా.. 2022లో ఇప్పటి ఎక్స్ అప్పటి ట్విటర్ ను 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న మస్క్.. రెండేళ్లు తిరిగేసరికి దానిని 33 బిలియన్ డాలర్లకు అమ్మేయటం ఒక ఎత్తు అయితే.. సదరు సంస్థను తన స్టార్టప్ కు అమ్మేయటం ద్వారా దాని విలువను ఏకంగా 80 బిలియన డాలర్ల సంస్థగా మార్చటమే మస్క్ ముదురు తెలివికి నిదర్శనంగా చెప్పొచ్చు . దీనివెనుక టాక్స్ లు ఎగ్గొట్టే అతిపెద్ద గేమ్ ను ఎలన్ మస్క్ ఆడాడని వ్యాపారవర్గాలు అంటున్నాయి.. ఒక కంపెనీ వాల్యూ పెరిగితే ప్రభుత్వానికి కట్టాల్సిన టాక్సులు పెరుగుతాయి. దాన్ని తక్కువకు అమ్మితే కట్టాల్సిన టాక్సులు తగ్గిపోతాయి. సరిగ్గా ఇదే ట్రిక్ ను ఫాలో అయిన ఎలన్ మస్క్ కొత్త స్టార్టప్ కంపెనీకి ఈ అతిపెద్ద ఎక్స్ ను అమ్మేసి టాక్సులు ఎగ్గొట్టాడని వ్యాపారవర్గాలు అంటున్నాయి. మస్క్ మావ తెలివికి అందరూ ఆశ్చర్యపోతున్న పరిస్థితి నెలకొంది. ఊరికే ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడు కాలేదు మస్క్ అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రోల్ చేస్తున్న పరిస్థితి నెలకొంది.

## యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన ఫేస్‌బుక్..

### కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చిన మెటా కంపెనీ..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ఫేస్‌బుక్ యూజర్లకు శుభవార్త చెప్పింది. కొత్తగా 'ఫ్రెండ్స్' ట్యాబ్ పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. ఇందులో ఫ్రెండ్స్ పోస్టులు, స్టోరీస్, రీల్స్, పుట్టిన రోజు సమాచారం, ఫ్రెండ్స్ రిక్వెస్ట్స్ కనిపిస్తాయి. ఈ ఫీచర్ ఇన్‌స్టాగ్రామ్లో 'ఫాలోయింగ్', క్లోజ్‌ఫ్రెండ్స్' ఫీచ్ తరహాలోనే పని చేయనున్నది. ఇందులో రెఫర్ చేసిన పోస్టులు మాత్రం కనపడవు. ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఫీచర్ వచ్చిన తర్వాత ప్రకటనలు మాత్రం చాలా తక్కువగా కనిపించనున్నాయి. ప్రస్తుతం 'ఫ్రెండ్స్' ట్యాబ్ ఫీచర్‌ను తొలుత అమెరికా, కెనడాలో ప్రారంభించినట్లు మెటా కంపెనీ పేర్కొంది. భారత్‌తో సహా ఇతర దేశాల్లో ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తుందో మాత్రం వెల్లడించలేదు. ఫీచర్ అందుబాటులోకి వస్తే మీ ఫేస్‌బుక్ ఫ్రెండ్స్‌గా ఉన్న వ్యక్తుల పోస్టులు మాత్రమే చూడగలుగుతారు.

స్టోరీస్, రీల్స్, బర్త్‌డే రిమైండర్స్ కూడా ఈ ఫీడ్‌లో జోడిస్తారు. అయితే, సజెస్టెడ్ పోస్టులు మాత్రం కనిపించవు. 'ఫ్రెండ్స్ రిక్వెస్ట్', 'పీపుల్ యూ మే నో' వేర్వేరుగా కనిపిస్తాయి. ఇంతకుముందు ఈ ట్యాబ్ ఫ్రెండ్ రిక్వెస్ట్, సజెస్టెడ్ కనెక్షన్‌లను మాత్రమే చూపించేది. కానీ, ఇప్పుడు ఇది ఫీడ్ కొత్త వర్టికల్ స్క్రోలింగ్ ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంటుంది. యూజర్లు వారి స్నేహితుల పోస్ట్‌లను మాత్రమే చూడటానికి అనుమతి ఇస్తుంది. మెటా ఇంతకు ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫాలోయింగ్', 'క్లోజ్ ఫ్రెండ్స్' అనే ఫీచర్‌లను ప్రారంభించింది. ఇందులో యూజర్లు వారిని ఫాలయ్యే వ్యక్తులు, లేదంటే సన్నిహిత స్నేహితుల పోస్టులను మాత్రమే చూడగలుగుతారు. ఫేస్‌బుక్ కొత్త 'ఫ్రెండ్స్' ట్యాబ్ కూడా ఇలాంటి ఫీచరే. ఈ కొత్త ఫీడ్‌లోని పోస్ట్‌లు క్రోనోలాజికల్.. లేదంటే అల్గారిథం ప్రకారం కనిపిస్తాయా? అన్న విషయంలో మెటా క్లారిటీ ఇవ్వలేదు.

## భారత్‌లో ఆస్టర్ ఎస్‌యూవీని లాంచ్ చేసిన ఎంజీ మోటార్స్.. ఫీచర్స్, ధర వివరాలు ఇవే..!




**న్యూఢిల్లీ-నవభూమి:**జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తొలిసారిగా ఆస్టర్ యూఎస్‌వీని భారత్ మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉండడం విశేషం. ఏఐ టెక్నాలజీ ఉన్న తొలి ఎస్‌యూవీ ఇదే కావడం విశేషం. ఈ ఎస్‌యూవీ దాదాపు రూ.10లక్షలు (ఎక్స్‌షోరూం) ప్రారంభ ధరకే అందుబాటులో ఉంటుంది. ఈ యూఎస్‌వీకి 'బ్లాక్‌బస్టర్ ఎస్‌యూవీ'గా పేరు పెట్టింది. ఈ వెర్షన్‌లో వాహనం ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. తద్వారా మరిన్ని ప్రీమియం ఫీచర్లను సరసమైన ధరకు అందుబాటులో ఉండొచ్చు. ఈ సారి కంపెనీ 1.3-లీటర్ టర్బోఛార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌ను తొలగించింది. ఇప్పుడు ఎంజీ ఆస్టర్ 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో రానున్నది.ఈ ఇంజిన్ 109 బీహెచ్‌పీ పవర్, 144 ఎన్ఎం టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్‌తో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, లేదంటే.. 8 స్పీడ్ సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభించనున్నది. 2025 ఆస్టర్ రూ.13 లక్షల (ఎక్స్-షోరూమ్) కంటే తక్కువ ప్రారంభ ధరకు పనోరమిక్ సన్‌రూఫ్‌ను అందించే ఏకైక ఎస్‌యూవీ అని ఎంజీ పేర్కొంది. ఇది షైన్ వేరియంట్‌లో అందుబాటులో ఉంది. దాంతో పాటు ఇప్పుడు సెలెక్ట్ వేరియంట్‌కు ఆరు ఎయిర్‌బ్యాగులు, ఐవరీ లెదర్ సీట్లతో రానుంది. ఇది మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా మారుస్తుంది. ఈ ఎస్‌యూవీకి అనేక ప్రీమియం, అధునాతన ఫీచర్లు జోడించింది. ముందు వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జర్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, ఆటో-డిమ్మింగ్ ఐఆర్‌వీఎం వంటివి డ్రైవింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మారుస్తాయి.దాంతో పాటు ఇది కొత్త ఐ స్మార్ట్ 2.0 సిస్టమ్‌తో వస్తుంది. ఇది అధునాతన వినియోగదారు ఇంటర్‌ఫేస్, 80 కంటే ఎక్కువ కనెక్ట్ ఫీచర్స్‌తో వస్తుంది. స్పెషల్ ఫీచర్లలో జియో వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్‌తో రానుంది. డిజిటల్ కీ యాక్టివిటీతో కలిపిన యాంటీ-థెఫ్ట్ ఫీచర్ నెట్‌వర్క్ కనెక్షన్ లేకుండానే సేఫ్టీని అందిస్తుంది. అలాగే, ఇది వెదర్, క్రికెట్ అప్‌డేట్స్, కాలిక్యులేటర్, సమయం, తేదీ, రోజువారీ సమాచారం, రాశిఫలాలు, డిక్షనరీ, వార్తలు, నాలెడ్జ్ కోసం వాయిస్ కమాండ్స్ సైతం అందిస్తుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సేల్స్ అండ్ ఆపరేషన్స్ డైరెక్టర్ రాకేశ్ సేన్ మాట్లాడుతూ.. ఎంజీ ఆస్టర్ ప్రస్తుతం కొత్త విశ్వాసంతో మార్కెట్‌లోకి వచ్చిందన్నారు. కేవలం కారు మాత్రమే కాకుండా గొప్ప డ్రైవింగ్ అనుభవం కోరుకునే వారికి సరైన ఎస్‌యూవీ అని తెలిపారు. ఎంజీ మోటార్ ఇండియా వందకుపైగా దేశాల్లో ఉనికిలో ఉండగా.. గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ అయిన ఎస్ఏఐసీ మోటార్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఒక జాయింట్ వెంచర్. ఈ జాయింట్ వెంచర్‌ని 2023లో స్థాపించారు.

## కీలక రంగాలు కుదేలు.. భారీగా మందగించిన వృద్ధిరేటు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని కీలక రంగాలు కుదేలయ్యాయి. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఉక్కు, విద్యుత్తు రంగాల్లో వృద్ధిరేటు గత నెల ఫిబ్రవరిలో మందగించడంతో మౌలిక రంగ ప్రగతి 5 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 2.9 శాతానికే పరిమితమైంది. గత ఏడాది ఫిబ్రవరిలో ఇది 7.1 శాతంగా ఉండటం గమనార్హం. ఈ మేరకు శుక్రవారం అధికారిక గణాంకాలు విడుదలయ్యాయి. ఈ ఏడాది జనవరిలో కూడా 5.1 శాతంగా వృద్ధి నమోదైంది. కానీ ఫిబ్రవరిలో చాలాచాలా నిరుత్సాహకరంగా కనిపించింది. గతంతో పోల్చితే ఇంకా తగ్గింది. ఇక నిరుడు సెప్టెంబర్‌లో 2.4 శాతంగా మౌలిక రంగ వృద్ధిరేటు ఉన్నది. మళ్లీ ఆ తర్వాతి స్థాయి ఫిబ్రవరిలోనేనని తాజా లెక్కలు తేటతెల్లం చేస్తున్నాయి.

**దిగాలుపడ్డ ఇంధన రంగం**

మొత్తం 8 కీలక రంగాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి దారుణంగా దెబ్బతిన్నది. మైనస్‌లోకి వెళ్లిపోయాయి. ఇప్పటికే దేశ ఇంధన అవసరాలు దాదాపు 80 శాతం విదేశీ దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఈ క్రమంలో దేశీయంగా ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి పడిపోతుండటం దేశానికి అన్నివిధాలుగా ఇబ్బందేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో ఇంధన ఉత్పత్తి పుంజుకోకపోతే భారత ఆర్థిక వ్యవస్థకే ప్రమాదమని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, దాన్ని అదుపు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మళ్లీ వడ్డీరేట్లను పెంచుతూపోవడం, తద్వారా బ్యాంకు రుణాలపై వడ్డీరేట్లు పెరిగి వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి కుంటుపడటం, పెరిగే ముడి చమురు దిగుమతులతో దేశంలోని విదేశీ మారకపు నిల్వలు క్షీణించడం.. ఇలా అనేకానేక సమస్యలు వచ్చిపడుతాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాబట్టి ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి తిరిగి పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

**ఇతర రంగాల్లో..**

బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు, ఉక్కు, విద్యుదుత్పత్తి రంగాలు కూడా నిరాశాజనకంగానే సాగుతున్నాయి. గత నెల బొగ్గు ఉత్పత్తి 1.7 శాతం, రిఫైనరీ ఉత్పాదక కార్యకలాపాలు 0.8 శాతం, ఉక్కు తయారీ 5.6 శాతం, విద్యుదుత్పత్తి 2.8 శాతం మేరకే పెరిగాయి. అయితే నిరుడు ఫిబ్రవరిలో ఇవి వరుసగా 11.6 శాతం, 2.6 శాతం, 9.4 శాతం, 7.6 శాతం చొప్పున వృద్ధిని కనబర్చాయి. నిజానికి ఈసారి ఎరువులు, సిమెంట్ ఉత్పత్తి జోరుగా సాగింది. గతంతో పోల్చితే 10.2 శాతం, 10.5 శాతం చొప్పున పెరిగింది. అయినప్పటికీ ముడి చమురు, సహజ వాయువుల ఉత్పత్తి దిగజారడం.. బొగ్గు, రిఫైనరీ , ఉక్కు, విద్యుదుత్పత్తి అంతంతమాత్రంగానే ఉండటంతో ఆ పెరుగుదల ప్రభావం చూపలేకపోయింది.

**ఈ ఆర్థిక సంవత్సరంలోనూ..**

గత ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ కీలక రంగాల పనితీరు నిరుత్సాహకరంగానే కొనసాగుతున్నది. ఈసారి ఏప్రిల్-ఫిబ్రవరిలో 8 కీలక రంగాల్లో ప్రగతి 4.4 శాతంగానే ఉంటే.. పోయినసారి 7.8 శాతంగా ఉన్నది మరి. దీంతో ఆయా రంగాల్లో నిస్తేజం ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఉక్కు, విద్యుత్తు, ఎరువులు, సిమెంట్ రంగాల వాటా దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఏకంగా 40.27 శాతం. దీంతో ఈ రంగాల్లో మందగమనం.. యావత్తు ఇండస్ట్రీ తీరుతెన్నులను, దేశ జీడీపీ గణాంకాలనూ పెద్ద ఎత్తునే ప్రభావితం చేసే వీలున్నది. దాంతో వీటి వృద్ధిపై దృష్టి సారించాలన్న సూచనలు ఇప్పుడు మోదీ సర్కారుకు వస్తున్నాయి.

## గోల్డ్‌కు గట్టి పోటీ ఇస్తున్న వెండి..ఏడాదిలో ఎంత పెరిగిందో తెలుసా..


**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. కానీ వెండి రేట్ల గురించి తెలిస్తే మాత్రం మీరు షాక్ అవుతారు. ఎందుకంటే వెండి ధరలు ఇప్పుడు గోల్డ్ కంటే ఎక్కువగా పెరగడం విశేషం. గోల్డ్ ధరలు అదుపు లేకుండా పెరిగి తాజాగా 92,150 రూపాయల వద్ద నిలిచాయి. అదే సమయంలో వెండి ధరలు కూడా రికార్డు స్థాయిలో పెరిగి కిలోకు 1.03 లక్షలకు చేరుకున్నాయి. అయితే ఇప్పుడు బంగారం ధర 99,000 రూపాయల వరకూ పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**బంగారాన్ని బీట్ చేసిన వెండి**

2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బంగారం 31.37% రాబడిని ఇవ్వగా, వెండి మాత్రం దాన్ని కూడా మించి 35.56% రాబడిని ఇచ్చింది. ఆర్థిక మార్కెట్లు ముఖ్యంగా నిఫ్టీ (5.29%), సెన్సెక్స్ (4.96%) తరచుగా ఈ రాబడిని ఇచ్చినప్పటికీ, బంగారం, వెండి పెట్టుబడిదారులకు అధిక లాభాలను అందించడం విశేషం. ఈ క్రమంలో మీరు వెండి మీద పెట్టుబడులు పెట్టడం, బంగారాని కంటే ఎక్కువ లాభాన్ని ఇస్తుందని నిపుణులు అంటున్నారు. మరికొన్ని రోజుల్లో వెండి ధరలు 1.25 లక్షల రూపాయలు దాటే అవకాశం ఉందని చెబుతున్నారు.

**ఈ పెరుగుదల ఎప్పటికీ కొనసాగుతుందా?**

గోల్డ్‌మన్ సాచ్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి పెద్ద బ్యాంకులు బంగారం ధర లక్ష్యాన్ని పెంచాయి. గోల్డ్‌మన్ సాచ్స్ 2025 చివరిలో బంగారం ఔన్సుకు వి3,100 - వి 3,300 లక్ష్యాన్ని పెట్టింది. %దీశీటూ% 2025లో బంగారం ఔన్సుకు 3,063, 2026 లో %వి%3,350 లక్ష్యాన్ని సూచించింది.



## భారతీయ రైల్వే సింగిల్ డేలో ఎన్ని వందల కోట్లు సంపాదిస్తుందో తెలుసా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ రైల్వే నిత్యం కోట్లాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నది. ప్రయాణికుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వేలు వేలాది రైళ్లను నడుపుతున్నాయి. ఈ రైళ్లు దేశంలోని దాదాపు ప్రతి ప్రధాన భూభాగాన్ని ఒకదానితో మరొకదాన్ని కలుపుతున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ రైల్వే దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నది. భారతీయ రైల్వేలు ప్రజా రవాణాకు, సరుకు రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్నది. దాంతో వ్యాపారులు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తక్కువ ఖర్చుతోనే వస్తువులను పంపడం పంపొచ్చు. రవాణా కోసం చాలామంది ఎక్కువ రైళ్లనే ఆశ్రయిస్తుంటారు. ఈ క్రమంలో భారతీయ రైల్వేకు ఒక రోజు ఎంత ఆదాయం వస్తుందో చాలామందికి తెలియదు. మీడియా నివేదికల ప్రకారం.. భారతీయ రైల్వేలు ప్రతిరోజూ రూ.400కోట్లు సంపాదిస్తున్నాయి.సరుకు రవాణాతో భారీగా ఆదాయం సమకూరుతున్నది. భారతీయ రైల్వేల నెలవారీ ఆదాయం దాదాపు రూ.12వేలకోట్లు. భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా వేల సరుకు రవాణా రైళ్లను నడుపుతున్నాయి. లక్షల టన్నుల వస్తువులను ఒకటి నుంచి మరొకటి చేరవేస్తున్నాయి. గూడ్స్ రైళ్లతో పాటు, ప్యాసింజర్ రైళ్లు కూడా భారతీయ రైల్వేలకు చాలా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి.

## విదేశీ విద్యార్థుల మీద భారీ బాంబ్ వేసిన ట్రంప్



**వాషింగ్టన్- నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాలో భావస్వేచ్ఛ ఎక్కువన్న మాట తరచూ వినిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. ఆ వాదనల్లో ఎలాంటి నిజం లేదన్న విషయాన్ని తేల్చి చెప్పేలా నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం పెను సంచలనంగా మారింది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో పలువురికి ఈమొయిల్స్ వచ్చాయి. వీటి సారాంశం.. మీ వీసా రద్దైంది. మీ దేశానికి మీరు వెళ్లిపోండని. ఇండియాకు వస్తే జైలుకే..యూట్యూబర్ అన్వేష్ కు మాస్ వార్నింగ్.. దీనికి కారణం.. విదేశీ విద్యార్థులు ఆందోళనల్లోనూ.. నిరసనల్లో పాల్గొనటమే. ఇలా పాల్గొన్న విద్యార్థుల్ని దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా పేర్కొంటూ రాత్రికి రాత్రి వీసా రద్దు చేసినట్లుగా పేర్కొంటూ ఈమొయిల్స్ పంపారు. ఈ తరహా ఈమొయిల్స్ ను అందుకున్న వారిలో భారత విద్యార్థులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. వీసాలు రద్దైన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని.. లేదంటే బలవంతంగా వారి దేశాలకుతరలిస్తామన్న హెచ్చరికలు చేయటం గమనార్హం. విశ్వవిద్యాలయాల్లో జరిగిన వివిధ ఆందోనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన విదేశీ విద్యార్థులతో పాటు.. ఆందోళనల్లో పాల్గొన్న వారికే కాకుండా ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారికి కూడా ఇదే తరహాలో ఈమొయిల్స్ వెళ్లాయి. చివరకు ఈ పోస్టులకు లైకులు కొట్టిన వారికి వార్నింగ్ లు వెళ్లటం విశేషం. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా నుంచి విదేశీ విద్యార్థులకు ఈమొయిల్స్ వెళుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ నుంచి అందుతున్న ఈమొయిల్స్ లో.. "అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221(ఐ) ప్రకారం.. మీ వీసా రద్దు అయ్యింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్చ్సేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కాలేజీ యాజమాన్యానికి తెలియజేయొచ్చు" అని పేర్కొంటున్నారు. ఈమొయిల్స్ వచ్చిన వారు తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోం యాప్ ను ఉపయోగించుకోవాలన్న సూచన చేసింది. ఆన్ లైన్ లో యాక్టివ్ గా ఉండటం వల్ల కలిగే పరిణామాలు.. భావ ప్రకటనా స్వేచ్ఛపై పరిమితులు ఆందోళనకు గురి చేసేలా మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్వేచ్ఛగా.. ప్రజాస్వామ్య బద్ధంగా అభిప్రాయాల్ని వెల్లడించే అగ్రరాజ్యంలో ఇకపై అలాంటివేమీ ఉండన్న హెచ్చరిక తాజా వ్యవహారం స్పష్టం చేస్తుందని చెప్పక తప్పదు.

## ఫేక్ అసభ్యకర వార్తలను ఆపేందుకు ఛాంబర్ పాలసీ




**హైదరాబాద్-నవభూమి:** తెలుగు సినీపరిశ్రమలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇకపై తప్పుడు వార్తలను, అసభ్యకర వార్తలను ప్రచారం చేసే మీడియా సంస్థలపై కొరడా ఝులిపించేందుకు తెలుగు ఫిలింఛాంబర్ ఒక కొత్త పాలసీని రూపొందిస్తోంది. ఆ మేరకు మీడియా సమక్షంలో ఛాంబర్ ప్రతినిధులు మీడియా సమక్షంలో ఒక సమావేశం నిర్వహించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. సినిమా జర్నలిస్టుల్లో మీడియా, ప్రింట్ మీడియా, ఫోటో జర్నలిస్టులు, యూట్యూబ్ చానెళ్లు, మ్యాగజైన్లు సహా అన్ని మీడియా సంస్థలను పిలిచి ప్రత్యేకించి ఫిలింఛాంబర్ ఒక సమావేశం నిర్వహించింది. నటీనటులపై అసభ్యకర కామెంట్లు, అశ్లీలత, నటీనటులపై అసభ్యకర ప్రశ్నలు వేయడం వంటి వాటిని నివారించాలని ఛాంబర్ నిర్ణయించినట్టు ఈ సమావేశంలో తెలిపింది. తప్పుడు వ్యాఖ్యలతో యూట్యూబ్ లో థంబ్ నైల్స్ పెట్టేవారిపైనా ఛాంబర్ అభ్యంతరం వ్యక్తం చేసింది. యూట్యూబర్ అన్వేష్ కు మాస్ వార్నింగ్.. తప్పుడు వార్తలను సృష్టించేవారిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఛాంబర్ భావిస్తోంది. ఇటీవలి సినిమా వార్తలపై చాలా కసరత్తు చేసాక ఈ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఇటీవలి కొన్ని సంఘటనలను కూడా ఛాంబర్ ప్రతినిధులు ప్రస్థావించారు. అలాంటి వాటిని రిపీట్ చేయనివ్వకూడదని నిర్ణయించినట్టు తెలిపారు. క్రియేటివిటీ పేరుతో ఇష్టం వాచినట్టు థంబ్ నెయిల్స్ ఫేక్ న్యూస్ లకు సరిహద్దులను నిర్ణయించాల్సిన తరుణం ఇప్పుడు ఆసన్నమైందని భావిస్తున్నారు.

## సిట్ చేతికి 'బెట్టింగ్ యాప్ కేసులు : ఏం జరుగనుంది?

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం చట్టవిరుద్ధ బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపింది. టాలీవుడ్ ప్రముఖ నటులు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్స్, యూట్యూబర్స్ పాల్గొన్న కేసులతో సహా అన్ని సంబంధిత కేసులను ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని సెషన్స్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా ఈ విషయం వెల్లడైంది. ఈ పరిణామం ఈ వేదికల వ్యాప్తిని రాష్ట్ర ప్రభుత్వం ఎంత తీవ్రంగా పరిగణిస్తుందో తెలియజేస్తుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్ర అసెంబ్లీలో చట్టవిరుద్ధ బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ ఈ కేసును చురుకుగా పర్యవేక్షిస్తుండటం ప్రభుత్వ నిబద్ధతను మరింత స్పష్టం చేస్తుంది. గతంలో ఈ కేసులు హైదరాబాద్‌లోని పంజాగుట్ట , మియాపూర్ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. అయితే ఈ బెట్టింగ్ యాప్‌ల వెనుక ఉన్న నెట్‌వర్క్ యొక్క సంభావ్య పరిధి.. సంక్లిష్టతను, అలాగే ప్రముఖ వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కు అప్పగించాలని నిర్ణయించింది. దీంతో ఈ బెట్టింగ్ విషయంలో మరింత సమగ్రమైన విస్తృతమైన దర్యాప్తుకు ప్రభుత్వం మొగ్గుచూపింది..అయితే, ఇద్దరు నటులు తమ నిర్దోషిత్వాన్ని గతంలోనే ప్రకటించారు. వారు కొన్ని సంవత్సరాల క్రితం నటించిన ప్రకటనలు ఇప్పుడు ప్రసారం కావడం లేదని, అందువల్ల ప్రస్తుత సమస్యకు వాటి ప్రాముఖ్యత తగ్గిపోయిందని వారి వాదన. అంతేకాకుండా తమ కేసులో అవసరమైన చట్టపరమైన పత్రాలు ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు చెబుతున్నారు. సెలబ్రిటీల వాదనలు ఎలా ఉన్నప్పటికీ కేసులను సిట్‌కు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వం ఈ సమస్యపై అన్ని అంశాలను, ఈ వేదికలను ప్రోత్సహించిన వ్యక్తుల పాత్రతో సహా పూర్తిగా పరిశీలించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## పురిటినొప్పుల వేళ భూప్రళయం.. ఆస్పత్రికి బదులు పార్కులో డెలవరీ చేసిన వైద్యులు.. వీడియో వైరల్!



**న్యూఢిల్లీ-నవభూమి:** మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో శుక్రవారం రోజు మధ్యాహ్నం పెద్ద ఎత్తున భూకంపం సంభవించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ దారుణ ఘటన వల్ల ఇప్పటికే 1000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అనేక భవనాలు, ఇళ్లు, చెట్లు పేకమేడల్లా కూలిపోయాయి. ఇప్పటికీ వీటికి సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. తాజా మరో వీడియో వెలుగులోకి వచ్చింది. అందులో భూకంప సమయంలో ఓ మహిళ ఆస్పత్రిలో పురిటి నొప్పులతో బాధ పడగా.. ఆస్పత్రి భవనం కూలే అవకాశం ఉన్నందున సిబ్బంది ఆమెను బయటకు తీసుకువచ్చారు. స్థానికంగా ఉన్న ఓ పార్కు వద్దకు తీసుకెళ్లి డెలివరీ చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.శుక్రవారం రోజు మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో మయన్మార్ సహా థాయ్‌లాండ్‌లోనూ పెద్ద ఎత్తున భూకంపం సంభవించింది. ముఖ్యంగా రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో భూకంపం రాగా.. అనేక భవనాలు, ఇళ్లు పేక మేడల్లా కూలిపోయాయి. ఒక్కసారిగా భూమి కంపించగా.. ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు బిల్డింగులు, భవనాల్లోంచి బయటకు పరుగులు తీశారు. అదృష్ట వశాత్తు కొందరు బతికి బయట పడగా.. అనేక మంది భవనాల కిందే పడి ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు రెండు దేశాల్లో కలిసి 1000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. 2 వేల 370 మందికి పైగా గాయలపాలయ్యారు. మరోవైపు భూకంపానికి సంబంధించి సోషల్ మీడియా వేదికగా అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయి. నిన్నటి నుంచి పెద్ద పెద్ద భవనాలు సైతం నేల కూలుతున్న, వాటి శిథిలాల కింద ప్రాణాలతో కొట్టిమిట్టాడుతున్న ప్రజల విజ్యువల్స్ కనిపిస్తూ.. అందరి చేత కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. అయితే తాజాగా మరో వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ముఖ్యంగా అందులో పురిటి నొప్పులతో బాధ పడుతున్న మహిళకు పార్కులో వైద్యులు డెలివరీ చేశారు.బ్యాంకాక్‌లోని బీఎన్ హెచ్, కింగ్ చులాలాంగ్ కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లో అనేక మంది రోగులు చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం రోజు ఒక్కసారిగా భూమి కంపించగా.. ఆస్పత్రి భవనం ఎక్కడ కూలిపోతుందేమోనన్న భయంతో.. సిబ్బంది రోగులను స్థానికంగా ఉండే ఓ పార్కుకు తరలించారు. ఈక్రమంలోనే నెలలు నిండిన ఓ గర్భిణీ స్త్రీకి పురిటి నొప్పులు ప్రారంభం అయ్యాయి. విషయం గుర్తించిన వైద్యులు పార్కులోనే ఆమెకు డెలివరీ చేయాలనుకున్నారు. అందుకోసం ఆస్పత్రి నుంచి అవసరమైన పరికరాలు తీసుకు వచ్చి.. పార్కులో అంతా చూస్తుండగానే డెలివరీ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధినచ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ముఖ్యంగా మహిళ పార్కులో బిడ్డకు జన్మనివ్వగా.. చిన్నారి సహా ఆమె కూడా వీడియోలో కనిపిస్తోంది.

## మయన్మార్‌లో మృత్యువిలయం 1000 దాటిన మృతులు.. భారత్ నుంచే తొలిసాయం



**న్యూఢిల్లీ-నవభూమి:** నిమిషాల వ్యవధిలోనే సంభవించిన ఆరు భారీ భూకంపాలు మయన్మార్‌లో పెను విధ్వంసం సృష్టించాయి. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటి వరకూ 1000 మంది మృతిచెందారని.. దాదాపు 2,400 మంది గాయపడ్డారని మయన్మార్ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. భూప్రకంపనలకు భయపడిపోయిన జనం ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌ను సైతం భూకంపం వణికించింది. రాజధాని బ్యాంకాక్‌లో రిక్టర్ స్కేలుపై 6.4, 7.3 తీవ్రతతో రెండుసార్లు భూకంపం వచ్చింది. భూకంపం ప్రభావం భారత్ సహా ఆగ్నేయాసియా దేశాల్లోనూ కనిపించింది. పలుచోట్ల భూప్రకంపనలు చోటుచేసుకు న్నాయి. థాయ్‌లాండ్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలి 10 మంది చనిపోగా.. 100 మందికిపైగా కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారు. అంతర్యుద్ధం కారణంగా మయన్మార్‌లో సైనిక పాలన కొనసాగడంతో అత్యవసర సేవలు తీవ్ర బలహీనమయ్యాయి. దీంతో విపత్తును సమర్థంగా నిర్వహించడానికి అవి సన్నద్ధంగా లేవు. పశ్చి మండేలాలో భవనాలు పేకమేడల్లా కుప్పకూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిని స్థానికులు, ఎమర్జెన్సీ వర్కర్లు బయటకు తీయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సగైంగ్ పట్టణంలో ఇరావడ్డీ నదిపై 100 ఏళ్ల కిందట నిర్మించిన అవా వంతెన ధ్వంసమైంది. ఈ కష్టకాలంలో తమకు అంతర్జాతీయ సాయం కావాలని సైనిక ప్రభుత్వ అధినేత అంగ్ హ్లాంగ్ అభ్యర్థించారు. ఏ దేశమైనా.. ఏ అంతర్జాతీయ సంస్థ సహకారం అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మయన్మార్ పరిస్థితికి చలించిపోయిన భారత్.. అండగా నిలుస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. థాయ్‌లాండ్, మయన్మార్‌లో భూకంపం సృష్టించిన విధ్వంసం ఆందోళన కలిగిస్తోందని, అక్కడి ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని మోదీ తెలిపారు. వీలైనంత మేర సాయం చేస్తామని మాటిచ్చిన మోదీ.. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో హుటాహుటిన మయన్మార్‌కు టెంట్లు, బ్లాంకెట్స్, వాటర్ ప్యూరిఫైర్లు, అత్యవసర ఔషధాలు సహా 15 టన్నుల రిలీఫ్ సామాగ్రిని భారత వైమానిక దళ విమానంలో ఆ దేశానికి పంపారు. అమెరికాతో పాటు ఐరోపా దేశాలు సాయానికి ముందుకొచ్చాయి. మయన్మార్ పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఆ దేశానికి మేము సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ప్రకటించారు.అటు, థాయ్‌లాండ్‌లో భూకంప తర్వాత పరిస్థితిని సమీక్షించేందుకు ఆ దేశ ప్రధాని షినవత్ర అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. కాగా, థాయ్‌లాండ్‌లో ఉండే భారతీయులు ఎవరూ గాయపడలేదని అక్కడ భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఇదిలా ఉండగా, మయన్మార్‌లో తరుచూ భూకంపాలు చోటుచేసుకోడానికి సగాయింగ్ ఫాల్ట్ కారణమని భావిస్తున్నారు.

## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఇకపై టికెట్ కౌంటర్‌లో కొన్నా ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు!



**న్యూఢిల్లీ-నవభూమి:** రైల్వే ప్రయాణికులకు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌కు వెళ్లి కౌంటర్ వద్ద టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులు.. వాటిని క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటే మళ్లీ కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. ఎంచక్కా ఫోన్ తీసి ఆన్‌లైన్‌లోనే దాన్ని రద్దు చేసుకోవచ్చని వివరించారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా లేదా 139 నెంబర్‌కు ఫోన్ చేసి అయినా సరే క్యాన్సిల్ చేసుకోవచ్చని తెలిపారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.రైల్లో ప్రయాణించేందుకుగాను రైల్వే స్టేషన్‌కు వెళ్లి కౌంటర్ వద్ద టికెట్లు కొనుగోలు చేస్తుంటారు చాలా మంది. అయితే అనేక కారణాల వల్ల వారు ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటూ.. టికెట్లను క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటారు. అయితే ఇప్పటి వరకు ఇందుకోసం కౌంటర్ వద్దకు వెళ్లి క్యూలో నిల్చోవాల్సి వచ్చేది. ఎంత మంది ఉన్నా ఓపికగా నిల్చుంటేనే టికెట్ వాపసు ఇచ్చేసి డబ్బు తిరిగి పొందవచ్చు. ఇలా ప్రయాణికులకు చాలా సమయం వృథా అవుతున్న విషయాన్ని గుర్తించిన కేంద్ర రైల్వే శాఖ.. ఓ అద్భుతమైన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది.

ముఖ్యంగా కౌంటర్ వద్ద కొనుగోలు చేసిన టికెట్‌ను ఒకవేళ రద్దు చేసుకోవాలనుకుంటే తిరిగి కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని.. నేరుగా ఆన్‌లైన్ ద్వారానే దాన్ని రద్దు చేసుకోవచ్చని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అయితే ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా లేదా 139 నెంబర్‌కు ఫోన్ చేసి టికెట్ రద్దు చేసుకోవచ్చని అన్నారు. రీఫండ్స్ కోసం మాత్రం రిజర్వేషన్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే బుకింగ్ సమయంలో చెల్లుబాటయ్యే మొబైల్ నెంబర్‌ను మాత్రమే అందిచాల్సి ఉంటుందని అన్నారు. అంతేకాకుండా రైలు ఆలస్యం, రద్దు సమయాల్లో టికెట్లను రద్దు చేయలేమని.. కేవలం సాధారణ పరిస్థితుల్లో మాత్రమే టిక్కెట్లు రద్దు, వాపసు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సదుపాయం వల్ల దేశ వ్యాప్తంగా ఉన్న ఎంతో మంది రైలు ప్రయాణికుల సమయ, శ్రమ ఆదా అవుతుందని వెల్లడించారు.

టికెట్ ఎలా రద్దు చేసుకోవాలంటే..?

ముందుగా %×=జుజ% వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ %మీూ=జు% అనే ఆప్షన్ వద్దకు వెళ్తే కౌంటర్ టికెట్ క్యాన్సిలేషన్ అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే.. కౌంటర్ టికెట్ క్యాన్సిలేషన్ పేజీ ఓపెన్ అవుతుంది. అందులో %ూచీ=% నంబర్, రైలు నంబర్ సహా క్యాప్చా నమోదు చేయాలి. ఆపై నియమాలు, విధానాలు నిర్ధరించుకుని చెక్ బాక్సును సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్ మీద క్లిక్ చేస్తే.. బుకింగ్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు ఓ ఓటీపీ వస్తుంది. దాన్ని మళ్లీ నమోదు చేసి సబ్మిట్ చేస్తే %ూచీ=% వివరాలు కనిపిస్తాయి. వాటన్నిటినీ ధ్రువీకరించి.. పూర్తి రద్దు కోసం టికెట్ రద్దు చేయండని అనే ఆప్షన్ వస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే.. మనకు రావాల్సి డబ్బు మొత్తం స్క్రీన్‌పై కనిపిస్తుంది. అలాగే ఈ వివరాలతో మొబైల్ నెంబర్‌కు ఓ మెసేజ్ వస్తుంది. దాన్ని తీసుకుని సమీపంలోని స్టేషన్ కౌంటర్లలో చూపిస్తే నేరుగా డబ్బులు పొందవచ్చు.

## స్విమ్మింగ్ ఫూల్‌లో ప్రేమజంట రోమాన్స్.. సడెన్‌గా భూకంపం.. ఏం జరిగిందంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** శుక్రవారం బ్యాంకాక్ , మయన్మార్ ప్రాంతాల్లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రకృతి విలయంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా, వందల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి వంతెనలు కూలిపోయాయి, రోడ్లు ధ్వంసమయ్యాయి. పురాతన కట్టడాలు నేలమట్టమయ్యాయి. మయన్మార్‌తో పాటు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో కూడా భూకంపం తీవ్ర ప్రభావం చూపింది. భూకంప కేంద్రం మయన్మార్‌లోని సగాయింగ్ ఫాల్ట్‌కు సమీపంలో ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమి యొక్క అంతర్భాగంలోని టెక్టోనిక్ ప్లేట్లు కదలడం వల్ల ఈ భూకంపం సంభవించిందని వారు తెలిపారు. ఈ ప్లేట్లు 11 నుండి 18 మిల్లీమీటర్ల వేగంతో కదలడం వల్ల వాటి అంచులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి భూకంపాలు వస్తున్నాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. యూట్యూబర్ అన్వేష్ కు మాస్ వార్నింగ్.. పర్యాటక కేంద్రమైన బ్యాంకాక్‌లో భూకంపం కారణంగా అనేక భవనాలు కుప్పకూలాయి. ఆకాశాన్ని తాకే భవనాలు సైతం భూకంపం ధాటికి ఊగిపోయాయి. ఈ భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా, థాయ్‌లాండ్‌లోని ఓ స్కైస్క్రాపర్ యొక్క చివరి అంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో ఓ ప్రేమ జంట ఏకాంతంగా గడుపుతుండగా భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భవనం ఊగిపోవడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీటిపై తేలుతూ ప్రేమలో మునిగిపోయిన ఆ జంట, భవనం ఊగడంతో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. స్విమ్మింగ్ పూల్‌లోని నీరు ఒక్కసారిగా పైకి ఎగిసిపడింది, చుట్టూ ఉన్న వస్తువులు కింద పడిపోయాయి. భయంతో వణికిపోయిన ఆ ప్రేమ జంట వెంటనే స్విమ్మింగ్ పూల్ నుండి బయటికి పరుగులు తీశారు. ఈత దుస్తుల్లోనే తమ గదిలోకి వెళ్లిన అనంతరం లిఫ్ట్ ద్వారా కిందికి చేరుకున్నారు. "బతుకు జీవుడా" అంటూ వారు బయటపడ్డారని బ్యాంకాక్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. స్విమ్మింగ్ పూల్ నుండి ఆ ప్రేమ జంట భయంతో బయటికి వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మయన్మార్ , బ్యాంకాక్‌లో సంభవించిన ఈ భూకంపం తీవ్ర నష్టాన్ని కలిగించింది. ప్రాణనష్టం ఆస్తి నష్టం భారీగా ఉండటంతో ఆ ప్రాంతాలు విషాదంలో మునిగిపోయాయి.

## భార్యతో విడాకులు.. ప్రేమ కోసం తపన.. రూ.6.5 కోట్లు హుష్ కాకి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** అతడికి కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి. కానీ ఇంట్లో మనశ్శాంతి లేదు. రోజూ భార్యతో గొడవలు. దాంతో ఇద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత తనను ప్రేమించే వ్యక్తిని వెతికి పెళ్లి చేసుకోవాలని అతడు నిర్ణయించుకున్నాడు. అందుకోసం ఓ డేటింగ్ యాప్‌లో తన ప్రొఫైల్‌ను అప్‌లోడ్ చేశాడు. ఓ యువతితో పరిచయం పెంచుకుని రూ.6.5 కోట్లు పోగొట్టకున్నాడు.

వివరాల్లోకి వెళ్తే.. నోయిడాకు చెందిన దల్జీత్ సింగ్ అనే వ్యక్తి భార్యతో విడాకుల అనంతరం మరో తోడు కోరుకున్నాడు. తనను ఎంతగానో ప్రేమించే వ్యక్తిని జీవిత భాగస్వామిగా ఎంపిక చేసుకోవాలని భావించాడు. కొన్నాళ్లు డేటింగ్ చేసి తనకు అన్ని విధాల నచ్చిన మహిళను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం ఓ డేటింగ్ యాప్‌లో తన ప్రొఫైల్‌ను అప్‌లోడ్ చేశాడు. ఢిల్లీలో ఓ కంపెనీకి డైరెక్టర్‌గా ఉన్న దల్జీత్ సింగ్‌కు అనిత అనే అమ్మాయితో డేటింగ్ మ్యాచ్ కుదిరింది. తన ప్రొఫైల్ ఆమె తనది హైదరాబాద్‌గా పేర్కొన్నది.సాధారణ పలకరింపులతో మొదలైన ఆ ఇద్దరి పరిచయం అతికొద్ది కాలంలోనే దగ్గరి సంబంధంగా మారిపోయింది. ఇద్దరూ ప్రాణ స్నేహితులయ్యారు. దల్జీత్ నమ్మకాన్ని చూరగొన్న తర్వాత అనిత తాను చెప్పిన విధంగా ట్రేడింగ్ చేస్తే భారీగా లాభాలు రాబట్టవచ్చని చెప్పింది. తనకు తెలిసిన మూడు కంపెనీల్లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని తెలిపింది. దాంతో ముందుగా ఒక కంపెనీలో దల్జీత్ రూ.3.2 లక్షల పెట్టుబడి పెట్టాడు.కొన్ని గంటల్లోనే తన పెట్టుబడిని వాపస్ తీసుకోగా రూ.24 వేల లాభం వచ్చింది. దాంతో అనితపై అతని నమ్మకం రెట్టింపయ్యింది. ఆమె తన మేలును కోరుకునే వ్యక్తని, తనకు మంచి సలహాలు ఇస్తుందని పూర్తిగా నమ్మాడు. అందుకే ఆమె మాటలు నమ్మి తాను అప్పటిదాకా సంపాదించిన రూ.4.5 కోట్లను పెట్టుబడిగా పెట్టాడు. అంతేగాక మరో రూ.2 కోట్ల బ్యాంకు రుణం కూడా తీసుకుని ఇన్వెస్ట్ చేశాడు. అంటే మొత్తం రూ.6.5 కోట్ల పెట్టుబడి పెట్టాడు.తర్వాత తన పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు దల్జీత్ ప్రయత్నించగా పెట్టుబడిలో 30 శాతం కోతపడుతుందని కంపెనీ వెబ్‌సైట్ చూపింది. దాంతో డబ్బును వెనక్కి తీసుకోకుండా అనితను సంప్రదించాలని ప్రయత్నించాడు. కానీ ఆమె అప్పటికే అక్కడి నుంచి జారుకుంది. దాంతో డేటింగ్ యాప్‌లో ఆమె ఇచ్చిన ప్రొఫైల్ ద్వారా ఆచూకీ కనిపెట్టాలని చూశాడు. కానీ ఆ యాప్‌లో ఆమె ఫేక్ ప్రొఫైల్ పెట్టినట్లుగా తేలింది. దాంతో మోసపోయానని గ్రహించిన దల్జీత్ పోలీసులను ఆశ్రయించాడు.

## ప్లాస్టిక్ వస్తువును గాలిలోకి విసిరిన బాలుడు.. తర్వాత ఏం జరిగిందంటే?



**చండీగఢ్-నవభూమి:** పార్కులో ఆడుకుంటున్న బాలుడు తుంటరి పని చేశాడు. తాడుతో కట్టిన ప్లాస్టిక్ వస్తువును గాలిలోకి విసిరాడు. అయితే పైనున్న హై వోల్టేజీ విద్యుత్ వైరుకు అది తగిలింది. దీంతో పెద్ద శబ్దంతోపాటు మంటలు వ్యాపించాయి. ఆ బాలుడికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఇది చూసి అక్కడున్న వ్యక్తులు షాక్ అయ్యారు. భయంతో పరుగులు తీశారు. పంజాబ్‌లోని జలంధర్‌లో ఈ సంఘటన జరిగింది. 9 ఏళ్ల ఆరవ్ మూడో తరగతి చదువుతున్నాడు. సాయంత్రం వేళ పార్కులో ఆడుకున్నాడు. ఈ సందర్భంగా తాడుతో కట్టిన ప్లాస్టిక్ వస్తువును గాలిలోకి విసిరాడు.కాగా, పార్క్ పైనుంచి వెళ్తున్న 66 కేవీ హైవోల్టేజీ విద్యుత్ లైన్‌కు ఆ ప్లాస్టిక్ వస్తువు తగిలింది. దీంతో పేలుడు వంటి శబ్దం రావడంతోపాటు తాడు పట్టుకున్న బాలుడికి మంటలు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో షాక్‌తో కిందపడిపోయాడు.మరోవైపు ఇది చూసి అక్కడున్న వారు భయాందోళన చెందారు. భయంతో దూరంగా పారిపోయారు. ఆ తర్వాత ఆ బాలుడి వద్దకు కొందరు చేరుకున్నారు. తీవ్ర కాలిన గాయాలైన ఆరవ్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ బాలుడి పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అమృత్‌సర్‌లోని హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. అయితే ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల్లో భారత్ ఒకటి : కేంద్రమంత్రి సింధియా

**న్యూఢిల్లీ-నవభూమి:** సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. భారత్ కన్నా ముందు చైనా, ఫిన్లాండ్, స్వీడన్, దక్షిణా కొరియా మాత్రమే ఈ టెక్నాలజీ ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెలికాం కంపెనీలు విలీనవుతున్నాయన్నారు. భారత్‌లో నాలుగు కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ కస్టమర్స్ ఉండగా.. నేడు ఈ సంఖ్య 1.2 మిలియన్లకుపైగా పెరిగిందన్నారు. అప్పుడు 25కోట్ల మంది ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయ్యారని.. ప్రస్తుతం 97కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నట్లు తెలిపారు. 2014లో ఆరు కోట్ల మందికి బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ ఉందని.. ఆ సంఖ్య నేడు 94 కోట్లకు చేరుకుందని.. ఇది అమెరికా మొత్తం జనాభా కంటే ఎక్కువ అని

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | ఆదివారం | 30, మార్చి, 2025

# సితారకి ఇంత క్రేజ్ ఏంటి.. ఉగాదికి ఈ చిన్నారి చేతుల మీదుగానే షాప్ ఓపెనింగ్




సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ టాప్ హీరోగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఆయన ఇప్పుడు రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ చిత్రంతో మహేష్ క్రేజ్ మరింత పెరగనుంది. అయితే కృష్ణ కొడుకుగా కాకుండా తనకంటూ మహేష్ బాబు ఎలా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారో ఇప్పుడు సితార కూడా మహేష్ కూతురిగా కాకుండా తనకంటూ సపరేట్ ఇమేజ్ ఏర్పరచుకుంది. సినిమాలలోకి రాకపోయిన సోషల్ మీడియా ద్వారా మంచి ఇమేజ్ అందిపుచ్చుకుంది. చిన్నవయసులోనే ఇన్ స్టాగ్రామ్ ఖాతాతో అత్యధిక ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈ చిన్నారి భారీగా ఆర్జిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో తనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత విషయాలను పంచుకోవడంద్వారా సితార క్రేజ్ మరింత పెరుగుతూ పోతుంది. పలు సంస్థలకి బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా సితార ఉంది. రీసెంట్‌గా తన తండ్రితో కలిసి ఓ యాడ్ చేసింది సీతూ పాప. అయితే సితార లుక్, ఆమె వెతున్న తీరు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తండ్రిని మించిన అందం అంటూ ఫ్యాన్స్ తెగ కామెంట్లు పెడుతున్నారు. డాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సితార.. తన తండ్రి సినిమాల్లోని పాటలకు డ్యాన్స్ చేసి మహేష్ అభిమానులను ఖుషీ చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సినిమాలలోకి సితార వస్తే మాత్రం ఆమె రేంజ్ మరో లెవల్‌కి వెళ్లడం ఖాయంగా కనిపిస్తుంది.






# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 2 దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సూపర్ హిట్ సిరీస్ 3వ సీజన్.. రెండు కీలక అప్‌డేట్స్ సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో మిల్కీ బ్యూటీ అందంగా కనిపిస్తున్న నేపథ్యంలో స్టార్ హీరోలు ఈమెను ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ కొందరు ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు తమన్నా వరుసగా సినిమాలు చేసేంత సత్తా ఉంది. స్టార్ హీరోలకు పోటీగా ఆమె డాన్స్ చేయగలదు, కొత్త హీరోయిన్స్‌కి పోటీగా అందంగా కనిపించగలదు అంటూ ఈ ఫోటోలు చూస్తే నిరూపితం అవుతుందని నెటిజన్స్ అంటున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా ముందు ముందు బాలీవుడ్‌లోనూ బిజీ కావడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా నటిగా తనలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకుల ముందు పెట్టే ప్రయత్నాలు చేస్తుంది. మొత్తంగా తమన్నా ఇండస్ట్రీలో మరో పదేళ్ల పాటు ఇదే జోష్‌తో కొనసాగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అందమైన తమన్నా ఫోటోలు ఎప్పుడు ఇన్‌స్టాలో షేర్ చేసినా వైరల్ అవుతాయి. ఈసారి కూడా మిల్కీ బ్యూటీ తమన్నా తన అందంతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైలింగ్ విషయంలో తమన్నా ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది. ఈసారి కూడా బ్లాక్ డ్రెస్‌లో మెరిసి పోతున్న తమన్నాకి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

# ప్రేమే గెలుస్తుంది అంటూ త్రిష పోస్ట్.. ఏంటీ మ్యాటర్?



సౌత్ సినిమా ఇండస్ట్రీలో మరో దశకు ఎంటర్ అయినా కూడా స్టార్ హీరోయిన్ల స్టేటస్‌ను అలానే నిలబెట్టుకున్న త్రిష ఇప్పుడు తన సోషల్ మీడియా పోస్ట్‌తో మరోసారి చర్చల్లోకి వచ్చారు. ఇటీవల ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ అందమైన ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తూ "లవ్ ఎల్లప్పుడూ గెలిస్తుంది" అనే క్యాప్షన్‌తో ఓ ఫోటోను షేర్ చేశారు. ఆ ఫోటోలో ఆమె చీరలో, గజ్రా, జ్యూవెలరీతో మెరిసిపోతూ కనిపించారు. ముఖ్యంగా ఆ క్యాప్షన్‌లో గ్రీన్ హార్ట్ ఎమోజీ ఉపయోగించడాన్ని చాలామంది నెటిజన్లు పక్కాగా గమనించారు. 'దేవర' విలన్ ఖరీదైన దొంగతనం ఆ క్యాప్షన్ చూసిన తర్వాత వెంటనే సోషల్ మీడియాలో త్రిష పెళ్లిపై మళ్లీ గాసిప్స్ మొదలయ్యాయి. ఈ మాట అర్థాన్ని అందరూ తమ తరహాలో విశ్లేషించుకుంటున్నారు. ఎవరైనా స్పెషల్ పర్సన్‌ను ఆమె జీవితంలోకి ఆహ్వానించారా? లేదంటే ఇది ఓ సినిమా ప్రమోషన్‌కు భాగమా? అని అభిమానులు తమ సందేహాలను కామెంట్ల రూపంలో వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు త్రిష వివాహంపై వార్తలు వచ్చాయి కానీ అవన్నీ గాసిప్‌గానే మిగిలిపోయాయి. త్రిష ప్రస్తుతం తమిళ్ తెలుగు సినిమాలతో బిజీగా ఉంది. అలాగే ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్‌లోనూ బిజీగా ఉన్నారు. సినిమా బిజీ షెడ్యూల్ మధ్య ఇలా ఇంటెన్సిటీ ఉన్న క్యాప్షన్‌తో ఉన్న ఫోటో షేర్ చేయడం వెనుక ఏమైనా స్పెషల్ అర్థం ఉందా అని అభిమానులు ఊహాగానాలు చేస్తుండటం సహజమే. ఇకపోతే ఆమె ట్రెడిషనల్ లుక్‌లో ఉన్న ఈ ఫోటోకు ఇప్పటికే లక్షల్లో లైక్స్ వచ్చాయి. ఇప్పటికే నాలుగు పదుల వయసులోకి ప్రవేశించిన త్రిష, ఇంకా తన గ్లామర్, గ్రేస్‌ను మించిపోకుండా కొనసాగిస్తూ యంగ్ హీరోయిన్స్‌కు పోటీగా నిలుస్తోంది. కెరీర్‌లో మంచి హైగా ఉండే సమయంలో ఆమె పెళ్లిపై ఆసక్తి ఉండడం సహజమే. కానీ త్రిష మాత్రం ఇప్పటివరకు స్పష్టమైన క్లారిటీ ఇవ్వలేదు. ఈసారి మాత్రం Love always winsఅంటూ రాసిన క్యాప్షన్ వెనక అసలు విషయం త్వరలో బయటపడుతుందేమో చూడాలి. ఒకవేళ ఇది సినిమాకి సంబంధించిన ప్రమోషన్ అవుతుందేమో చూడాలి. ఎందుకంటే ఈమధ్య కాలంలో చాలామంది సెలబ్రెటీలు అలాంటి ట్విస్టులే ఇస్తున్నారు. ఇక త్రిష సినిమాల విషయానికి వస్తే లియో సినిమాతో మళ్ళీ బౌన్స్ బ్యాక్ అయిన త్రిష వయసుకు తగ్గ పాత్రలతో పాటు కమర్షియల్ సినిమాలు కూడా చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమాలో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. ఇక అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ లో కూడా అమెనే మెయిన్ హీరోయిన్. మరి రాబోయే సినిమాలతో అమ్మడు ఎలాంటి హిట్స్ అందుకుంటుందో చూడాలి.

# 'పౌజీ' కోసం వాళ్లిద్దరి మధ్యా పోటీ!





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ పౌజీని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. 1800 ఏళ్ల కాలం నాటి పీరియాడిక్ స్టోరీలో అద్భుతమైన లవ్ స్టోరీని ఆవిష్కరిస్తున్నాడు. ఇందులో అందమైన ప్రేమ కథతో పాటు అంతకు మించి కళ్లు చెదిరే భారీ యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఉంటున్నాయి. ఇందులో డార్లింగ్ కి ప్రభాస్‌కి జోడీగా ఇమ్మాన్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. లాంచింగ్ రోజే అమ్మడు అభిమానుల మనసులు దోచేసింది. తన అందచందాలతో నెట్టింట సంచల నమైంది. అటుపై డాన్సులో తానెంత ప్రొఫెషనల్ అన్నది ఓ వీడియో ద్వారా అర్థమైంది. అంతటి ట్యాలెంటెడ్ బ్యూటీ ఇంతకాలం ఎక్కడ ఉంది? అనే చర్చకు తెర తీసిందంటే? ఇమాన్వీ పై ఏ రేంజ్ లో హై వచ్చిందో అర్థమవుతుంది. ఇమాన్వీలో ఇవన్నీ చూసే హను ఛాన్స్ ఇచ్చాడన్నది అంతే వాస్తవం.ం అయితే ఇందులో సెకెండ్ లీడ్ కూడా ఒకటుంది. ఆ పాత్ర కోసం ఇప్పటికే మృణాల్ ఠాకూర్ ను పరి శీలిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ మృణాల్ నటిస్తే ఫ్రెష్ ఫీల్ రాదు? అన్న ఆలోచనలోనూ హను ఉన్నాడుట. ఈ నేపథ్యంలోప్రత్యామ్నాయంగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీని పరిశీలిస్తున్నారుట. కల్కి 2898 లో దిశా నటించిన సంగతి తెలిసిందే. తెరపై కనిపించింది కాసేపే అయినా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసింది. ఈ నేపథ్యంలో మృణాల్ కంటే దిశా పటానీ అయితే బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దీంతో మృణాల్-దిశా పటానీ మధ్య ఛాన్స్ విషయంలో పోటీ కనిపిస్తుంది. మృణాల్ ఠాకూరు కూడా ఇప్పటి వరకూ ప్రభాస్‌తో నటించే ఛాన్స్ రాలేదు. అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఇప్పుడా ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారుతున్నట్లు కనిపిస్తుంది.

# అదే నిజమైతే టాలీవుడ్‌లో బేబమ్మ మళ్లీ బిజీ..!



వైష్ణవ్ తేజ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ ఉత్తరాది ముద్దుగుమ్మ చిన్న వయసులోనే స్టార్‌డం దక్కించుకుంది. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. అంతే కాకుండా ఎక్కువ విజయాలను సొంతం చేసుకుంది. మొదటి సినిమాతోనే వంద కోట్ల వసూళ్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్‌గా అరుదైన ఘనత దక్కించుకుంది. ఉప్పెనలో బేబమ్మగా నటించి అలరించిన కృతి శెట్టి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో టాలీవుడ్‌లో సందడి చేసింది. వరుసగా మూడు విజయాలను సొంతం చేసుకున్న కృతి ఆ తర్వాత సినిమాలతో ఫ్లాప్స్‌ను చవిచూసింది. టాలీవుడ్‌లో వరుసగా నాలుగు ఐదు ఫ్లాప్స్ పడటంతో ఆఫర్లు కరువయ్యాయి. కృతి టాలీవుడ్‌లో చివరగా శర్వానంద్‌తో కలిసి మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కూడా కమర్షియల్‌గా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్‌ను సొంతం చేసుకోలేక పోయింది. టాలీవుడ్‌లో కృతి శెట్టికి ఇక ఆఫర్లు దక్కడం కష్టమే అనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం తమిళ్ సినీ ఇండస్ట్రీలో మూడు సినిమాల్లో నటిస్తుంది. గత ఏడాది ఈమె మలయాళంలో చేసిన ఏఆర్‌ఎం సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో మలయాళంలో మరో ఆఫర్‌ను దక్కించుకుంది. త్వరలోనే ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇతర భాషల్లోనే ఈమె బిజీ కావాల్సిందే కానీ టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకోవడం కష్టమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సమయంలో సినీ వర్గాల్లో కృతి శెట్టికి ఓ తెలుగు సినిమాలో నటించే అవకాశం వచ్చిందనే వార్తలు వస్తున్నాయి. అది కూడా నేచురల్ స్టార్ నాని హీరోగా రూపొందబోతున్న 'ది ప్యారడైజ్' సినిమాలో అనే ప్రచారం జోరుగా సాగుతోంది. దసరా సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు దక్కించుకున్న శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో బిజీగా ఉన్నాడు.

# పాండ్యాను అప్పుడు 'ఛీ' కొట్టారు.. ఇప్పుడు ఏం చేస్తారో..!




**న్యూఢిల్లీ-నవభూమి:** గత ఐపీఎల్ సీజన్‌లో గడ్డు రోజులు ఎదుర్కొన్న హార్దిక్ పాండ్యా మళ్లీ కెప్టెన్‌గా మైదానంలో అడుగుపెడుతున్నాడు. స్లో ఓవర్ రేటు కారణంగా ఒక మ్యాచ్ నిషేధం విధించడంతో పాండ్యా 18వ సీజన్ తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. శనివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటన్స్.. తన పాత టీమ్‌తో మ్యాచ్‌లో పాండ్యా ముంబై కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే.. ఈసారి అహ్మదాబాద్ ఫ్యాన్స్ పాండ్యాను ఎలా ట్రీట్ చేస్తారు? అనేది అసక్తికరం. ఐపీఎల్ సీజన్ 2022లో గుజరాత్ టైటన్స్‌కు ట్రోఫీ సాధించాడు హార్దిక్ పాండ్యా. 16వ సీజన్‌లోనూ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయితే.. 17వ సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ అతడిని సొంతం చేసుకుంది. రోహిత్‌ను తప్పించి సారథ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో, అహ్మదాబాద్ వాసులు అతడిని టార్గెట్ చేశారు. నిరుడు నరేంద్ర మోడీ స్టేడియంలో పాండ్యా టాస్‌కు వచ్చినప్పుడు స్టేడియంలోని ప్రేక్షకులంతా అతడిని ఛీ కొడుతూ.. హేళన చేశారు. వాళ్ల మాటల ప్రభావంతో.. డ్రెస్సింగ్ రూమ్‌లో సహకారం కరువవ్వడంతో కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమయ్యాడు పాండ్యా. కానీ, ఇప్పుడు సీన్ మారింది.

# వ్యూయర్‌షిప్‌లో ఐపీఎల్ రికార్డు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ అట్టహాసంగా మొదలైంది. ఓ వైపు జట్లు ధనాధన్ క్రికెట్‌లో అధరగొడుతుండగా.. వ్యూస్‌లో జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త రికార్డులను సృష్టించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యూయర్‌షిప్‌ను సాధించాయి. ఈ సీజన్ తొలి వారంలోనే జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌కు 4,956 కోట్ల నిమిషాల వ్యూయర్‌షిప్ దక్కింది. ఇదే ఇప్పటి వరకు రికార్డు కావడం విశేషం. జియో హాట్‌స్టార్‌లో తొలి మూడు మ్యాచ్‌ల వ్యూయర్‌షిప్ సంఖ్య మునుపటి సీజన్ కంటే 40 శాతం ఎక్కువగా ఉండడం విశేషం. టాటా ఐపీఎల్ తొలి వారంలో మొత్తం మొత్తం 137 కోట్ల వ్యూస్ వచ్చాయి.స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన బార్క్ మ్యాచ్‌లను మొదటి వారాంతంలో 25.3 కోట్ల మంది వీక్షించగా.. 2,770 కోట్ల నిమిషాల వ్యూయర్‌షిప్ దక్కింది. ఇది గతేడాది కంటే 22శాతం ఎక్కువ. టీవీ, డిజిటల్‌లో కలిపి 4,956 కోట్ల నిమిషాల వాచ్‌టైమ్ నమోదైంది. జియోహాట్‌స్టార్‌లో మొదటి మూడు మ్యాచుల డిజిటల్ వ్యూయర్‌షిప్ గతేడాది కంటే.. 40శాతం ఎక్కువ. అయితే, ఐపీఎల్ 2025 తొలి మూడు మ్యాచులకు 137 కోట్ల వ్యూస్ రాగా.. ఒకేసారి గరిష్ఠంగా 3.4 కోట్ల వ్యూస్ వచ్చాయి. బార్క్ డేటా.. ప్రకారం టీవీ వ్యూయర్‌షిప్‌లోనూ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. మొదటి మూడు మ్యాచుల సగటును పరిశీలిస్తే గత సీజన్ కంటే 39శాతం ఎక్కువగా. ఐపీఎల్ ఈ నెల 22న శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే.

# చెపాక్‌లో చెన్నైపై విజయం.. డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీ డ్యాన్స్ చూశారా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్-18 సీజన్‌ను గెలుపుతో ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రెండో మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. శుక్రవారం చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు జట్టు.. 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. చెపాక్ మైదానంలో సీఎస్‌కేపై 17 ఏళ్ల తర్వాత విక్టరీ అందుకున్న ఆర్‌సీబీ సంతోషంతో ఉప్పొంగిపోయింది. ఈ విజయంతో ఆ జట్టు స్టార్ ప్లేయర్, టీమ్ఇండియా పరుగులు రారాజు విరాట్ కోహ్లీ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిన ఆర్‌సీబీ ఆటగాళ్లంతా గెలుపును ఎంజాయ్ చేశారు. సెలబ్రేషన్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. కోహ్లీ సహా ఇతర ఆటగాళ్లంతా డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని ఆర్‌సీబీ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ వీడియోలో కోహ్లీ ఎంతో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**